


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 266 | ఆదివారం 04 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3


## రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దిశగా భారత్ కీలక అడుగు..



**చర్చలో నాలుగు కాల్పుల విరమణ ప్రతిపాదనలు**

**భారత్ ప్రతిపాదన సమగ్రంగా ఉందన్న ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి**

**ఇంధన రంగంపై దాడులు ఆపాలని కోరుతున్న ఉక్రెయిన్**

**నల్ల సముద్రంలో సంధిపైనా జరుగుతున్న చర్చ**

**మరోవైపు మోదీ శాంతి ప్రయత్నాలను ప్రశంసించిన పుతిన్**

2లో

రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు దౌత్య ప్రయత్నాలు మరోసారి ఊపందుకున్నాయి. ఈసారి భారత్ ప్రతిపాదనకు ఉక్రెయిన్ నుంచి కీలక స్పందన వచ్చింది. కాల్పుల విరమణ కోసం తమకు నాలుగు ప్రతిపాదనలు



# శ్రీసిటీలో ఘోర ప్రమాదం..

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు, లోకేశ్



**శ్రీసిటీ పారిశ్రామిక వాడలో బాయిలర్ పేలి ఘోర ప్రమాదం**

2లో

**ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు దుర్మరణం**

**ఘటనపై స్పందించిన సీఎం చంద్రబాబు**

**అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న వైనం**

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి లోకేశ్ హామీ**

**గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు**

**నలుగురు కార్మికులు దుర్మరణం**

## ఆరంభంలో వెనుకంజ.. చివర్లో పతకాల పంజా! ఆసియా క్రీడల్లో భారత్ జోరు



**ముగిసిన ఆసియా క్రీడలు.. భారత్ కు 4వ స్థానం**

**భారత్ ఖాతాలో 21 స్వర్ణాలు సహా 85 పతకాలు**

**ఆసియా క్రీడల్లో టాప్-5లో నిలిచిన భారత్**

**చివరి రెండు రోజుల్లో 11 స్వర్ణాలు**

**హాకీ, క్రికెట్, కబడ్డీలో డబుల్ స్వర్ణాలు**

**అథ్లెటిక్స్‌లో అత్యధికంగా 24 పతకాలు**

2లో

రెండు రోజుల క్రితం పతకాల పట్టికలో భారత్ టాప్–10లో కూడా లేదు. తర్వాత పుంజుకొని టాప్–5లోకి దూసుకొచ్చింది. ఆరంభంలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు అద్భుతాలు చేశారు. వరుసగా స్వర్ణాలు సాధిస్తూ పతకాల వేటలో కొత్త ఊపు తీసుకొచ్చారు. హాకీ, క్రికెట్ నుంచి ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ వరకు సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని 4వ స్థానంతో ముగించారు. కొన్ని విభాగాల్లో నిరాశ ఎదురైనా.. మరికొన్ని క్రీడల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.

**చివర్లో ఒక్కసారిగా జోరు!**

ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఒడుదొడుకులతో సాగింది. గురువారం నాటికి ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉన్నాయి. పతకాల పట్టికలో టాప్–10 కింద నిలిచింది.

# 3 లక్షల ఇళ్లకు శంకుస్థాపన..

**రేపు తెనాలికి సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్**



**పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు**

**దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల ప్రాజెక్టుకు భూమిపూజ**

**గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో రేపు ఈ కార్యక్రమం**

2లో

**గత 28 నెలల్లో ప్రభుత్వం 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది**

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్ (గ్రాపీహ్–+) 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి రేపు (అక్టోబరు 4) భూమిపూజ చేయనున్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది.

## బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు

# వైసీపీకి లేదు:

**బీసీలకు అధికారం దక్కకూడదని వైసీపీ కుట్ర చేసిందన్న రామ్మోహన్ నాయుడు**

**రిజర్వేషన్ల కోసం కూటమి ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడుతోందని వెల్లడి**

**టీడీపీకి బీసీలు వెన్నెముక వంటివారని వ్యాఖ్య**

2లో

వైసీపీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోవిందరావుతో కలిసి 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ...



# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు..

**చివరి నిమిషంలో కీలక నిర్ణయం!**

2లో



# రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది



**నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు**

2లో

**రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్న హరీశ్ రావు**

**ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా**

# సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఏపీ ప్రభుత్వం**

**బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నారాయణ**

2లో

**గత ప్రభుత్వం వల్లే అమరావతి అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ**



# యూపీలో కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా ఎక్కువే



**యూపీలో సీట్ల పంపకాలపై ఎస్పీ, కాంగ్రెస్ మధ్య రాజుకున్న వేడి**

**ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలే ఉన్నారన్న ఎస్పీ ఎంపీ శివ్‌పాల్ సింగ్**

**పొత్తు వల్ల కాంగ్రెస్‌కే అధిక ప్రయోజనమని వ్యాఖ్య**

2లో

**150 సీట్లు కావాలంటూ ఇప్పటికే తమ మనోగతాన్ని బయటపెట్టిన కాంగ్రెస్**

# ఏపీకి 23 ఐఐటీల టెక్నాలజీ..

## చంద్రబాబు సమక్షంలో చారిత్రక డిక్లరేషన్!

**ఏపీకి టెక్నాలజీ బదిలీ చేసేందుకు 23 ఐఐటీల అంగీకారం**

**అమరావతి కేంద్రంగా పాన్ ఐఐటీ వరల్డ్ కౌన్సిల్ ఏర్పాటు**

**డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్లతో వెంచర్ ఫండ్**

2లో

**క్యు-శివ పేరుతో ఐదు క్వాంటం కంప్యూటర్ల ఆవిష్కరణ**




ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, సాంకేతిక ప్రగతికి ఊతమిచ్చేలా దేశంలోని 23 ఐఐటీలు ముందుకొచ్చాయి. రాష్ట్రానికి అవసరమైన టెక్నాలజీని బదిలీ చేసేందుకు సంపూర్ణ అంగీకారం తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 'పాన్ ఐఐటీ ఏపీ 2026' సదస్సులో ఒక చారిత్రక డిక్లరేషన్‌ను విడుదల చేశాయి

# ఆరంభంలో వెనుకంజ.. చివర్లో పతకాల పంజా! ఆసియా క్రీడల్లో భారత్ జోరు

అయితే చివరి రెండు రోజుల్లో సీన్ మారిపోయింది. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించాయి. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు ఖాతాలో చేరాయి. భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.

**హాకీలో చరిత్ర.. క్రికెట్‌లోనూ పసిడి** ఈసారి భారత హాకీ జట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం గెలుచుకుంది. పురుషుల జట్టు కూడా మలేసియాపై 5-1తో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల జట్లు స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. ఈ విజయాలతో రెండు జట్లూ 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాయి. క్రికెట్‌లోనూ పురుషులు, మహిళలు స్వర్ణాలు గెలిచి భారత్ ఖాతాలో పసిడి పతకాలు జమ చేశారు. కబడ్డీలోనూ ఇరు జట్లు స్వర్ణ విజేతలుగా నిలిచాయి.

**ఆర్చరీలో అమ్మాయిల అదుర్స్!** ఆర్చరీలో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. ఈ విభాగంలో ఐదు స్వర్ణాలు సహా మొత్తం 9 పతకాలు సాధించారు. మహిళల వ్యక్తిగత రికర్వ్‌లో 17 ఏళ్ల కుమ్‌కుమ్ స్వర్ణం గెలిచి చరిత్ర సృష్టించింది. ఆసియా క్రీడల్లో ఈ విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళగా నిలిచింది. మహిళల రికర్వ్ జట్టు కూడా తొలిసారి పసిడి పతకాన్ని అందుకుంది. నీరు ధండా షూటింగ్‌లో మహిళల ట్రాప్ విభాగంలో స్వర్ణం గెలిచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గోల్ఫ్‌లో ప్రణవి ఉర్స్ వ్యక్తిగత స్వర్ణంతో మెరిసింది.

**అథ్లెటిక్స్‌లో అత్యధిక పతకాలు** భారత్‌కు అత్యధిక పతకాలు అందించింది అథ్లెటిక్సే. ఈ విభాగంలో 24 పతకాలు వచ్చాయి. ఒక స్వర్ణం, 9 రజతాలు, 14 కాంస్యాలు దక్కాయి. షూటింగ్‌లో 15, ఆర్చరీలో 9 పతకాలు లభించాయి. బాక్సింగ్, రెజ్లింగ్‌లో చెరో ఆరు పతకాలు వచ్చాయి. రెజ్లింగ్‌లో అమన్ శెహ్రావత్, సుజీత్ కల్కల్ స్వర్ణాలు సాధించగా.. లవ్లీనా బోర్గోహెయిన్, పర్వీన్ హూడా, అంకుశ్ పంఘాల్ బాక్సింగ్‌లో పసిడి పతకాలు గెలిచారు.

**గతంతో పోలిస్తే తగ్గిన పతకాలు** గత ఆసియా క్రీడలతో పోలిస్తే ఈసారి భారత్ పతకాల సంఖ్య తగ్గింది. 2022 హాంగ్‌జౌ క్రీడల్లో 106 పతకాలు సాధించిన భారత్.. ఈసారి 85 పతకాలకే పరిమితమైంది. స్వర్ణాల సంఖ్య కూడా 28 నుంచి 21కి పడిపోయింది. ముఖ్యంగా షూటింగ్‌లో ఏడు స్వర్ణాల నుంచి మూడింటికి తగ్గాయి. అథ్లెటిక్స్‌లో గతంలో ఆరు స్వర్ణాలు సాధించగా.. ఈసారి ఒక్క పసిడి మాత్రమే దక్కింది. రోయింగ్, బ్యాడ్మింటన్‌లోనూ పతకాలు తగ్గాయి. టెన్నిస్, ఈక్వెస్ట్రియన్‌లో ఈసారి ఒక్క పతకం కూడా రాలేదు.

**కొత్త రికార్డులు.. మరింత ఉత్సాహం** పతకాల సంఖ్య తగ్గినా.. ఈసారి పలువురు భారత క్రీడాకారులు వ్యక్తిగతంగా చరిత్ర సృష్టించారు. మహిళల హాకీ జట్టు నాలుగు దశాబ్దాలకు పైగా ఎదురుచూసిన స్వర్ణాన్ని అందుకుంది. ఆర్చరీ, గోల్ఫ్, షూటింగ్, రెజ్లింగ్‌లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. మొత్తంగా 20 క్రీడాంశాల్లో పతకాలు సాధించిన భారత్.. చివరి వరకు పోరాడి టాప్-5లో నిలిచింది. కొన్ని విభాగాల్లో వెనుకబడినా.. మరికొన్ని క్రీడల్లో సాధించిన అపూర్వ విజయాలు ఈ ఆసియా క్రీడలను భారత క్రీడాభిమానులకు ప్రత్యేకంగా గుర్తుండిపోయేలా చేశాయి.

**అగ్రస్థానంలో చైనా** పతకాల పట్టికలో చైనా మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. ఆ దేశం ఏకంగా 169 స్వర్ణాలు, 89 రజతాలు, 83 కాంస్యాలతో మొత్తం 341 పతకాలు సాధించింది. ఆ తర్వాత ఆతిథ్య జపాన్ 83 స్వర్ణాలు, 95 రజతాలు, 91 కాంస్యాలతో 269 పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. దక్షిణ కొరియా 39 స్వర్ణాలు, 43 రజతాలు, 68 కాంస్యాలతో 150 పతకాలతో మూడో స్థానంలో ఉంది. భారత్ 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో 85 పతకాలు సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ఉజ్బెకిస్థాన్ 21 స్వర్ణాలు, 25 రజతాలు, 24 కాంస్యాలతో 70 పతకాలతో ఐదో స్థానంలో ఉంది.

# అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు..

### తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
### మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
### షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
### నిరాశలో బీజేపీ శ్రేణులు
### పర్యటనకు కారణాలు వెల్లడించని పార్టీ

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది. ఒక రోజు పర్యటన నిమిత్తం రేపు ఆయన రాష్ట్రానికి రావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. దానికి గల కారణాలేంటో అధికారికంగా వెల్లడికాలేదు. షెడ్యూల్ ప్రకారం అమిత్ షా నేటి రాత్రి 9 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, లోక్‌భవన్‌లో బస చేయాల్సి ఉంది. ఆదివారం ఉదయం మెదక్, కరీంనగర్ జిల్లాల్లో ఆయన పర్యటిస్తారని.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారని షెడ్యూల్ లో పేర్కొన్నారు. హోంమంత్రి పర్యటన కోసం మెదక్, కరీంనగర్ జిల్లాల యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే పర్యటన రద్దుకు గల కారణం మాత్రం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఢిల్లీలో అత్యవసర పరిణామాలు లేదా ఇతర అనివార్య కారణాల వల్లే పర్యటన రద్దయి ఉండొచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పర్యటన రద్దుతో బీజేపీ శ్రేణుల్లో నిరాశ నెలకొంది. అమిత్ షా తెలంగాణకు ఎప్పుడు వస్తారనే విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# యూపీలో కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా ఎక్కువే:

ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకంపై మాటల యుద్ధం మొదలైంది. కాంగ్రెస్ కనీసం 150 స్థానాల్లో పోటీ చేయాలని చెబుతుండగా.. 50 సీట్లు కూడా ఎక్కువేనని ఎస్పీ ఎంపీ శివ్‌పాల్ సింగ్ పటేల్ అన్నారు. కాంగ్రెస్ తన బలాన్ని బట్టి సీట్లు కోరాలని సూచించారు. కాంగ్రెస్‌కు 50 సీట్లు ఇస్తేనే పెద్ద విషయమని పటేల్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే కాంగ్రెస్‌కు ప్రయోజనం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ మాత్రం 150 సీట్లకు తగ్గకుండా పోటీ చేయాలని ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేసింది. యూపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజేంద్ర పాల్ గౌతమ్ ఈ విషయాన్ని ఇటీవల ప్రకటించారు. 403 అసెంబ్లీ స్థానాల్లో సగం సీట్లపై తమకు హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. సీట్ల పంపకంపై చర్చలు అక్టోబర్‌లో జరిగే అవకాశం ఉంది. సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోతే పొత్తు ఉద్దేశమే దెబ్బతింటుందని పటేల్ అన్నారు. తుది నిర్ణయం ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ తీసుకుంటారని చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాత్రం తమ పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయానికే కట్టుబడి ఉంటామని తెలిపారు. ఎస్పీ, కాంగ్రెస్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కలిసి పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో ఎస్పీ 37, కాంగ్రెస్ 6 లోక్‌సభ స్థానాలు గెలిచాయి.

# రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు.

# సుప్రీం తీర్పు తర్వాతే మున్సిపల్ ఎన్నికలు:

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పందించారు. అమరావతిలో ఈరోజు ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే 123 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి నారాయణ వివరించారు. ఇందుకోసం సుమారు రూ.2,000 కోట్లు కేటాయించామని, ఇందులో ఒక్క రాజమండ్రి అభివృద్ధి పనులకే రూ.1,000 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాలుగా ఉన్నప్పటికీ, పుష్కరాల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.5,350 కోట్ల నిధులు వినియోగించుకోకపోవడంతో నిలిచిపోయిన ప్రాజెక్టులను కేంద్రం సహకారంతో పునరుద్ధరిస్తామని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచంలోని ఐదు ఉత్తమ రాజధానుల్లో ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. గత ప్రభుత్వం అమరావతి అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 2028 చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 2027లో 12 రోజుల పాటు జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో రోడ్లు, ఘాట్లు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల పనులను వివిధ శాఖలు సమన్వయంతో చేపడుతున్నాయి.

# ఏపీకి 23 ఐఐటీల టెక్నాలజీ.. చంద్రబాబు సమక్షంలో చారిత్రక డిక్లరేషన్!

అమరావతిని గ్లోబల్ నాలెడ్జ్, డీప్‌టెక్ హబ్‌గా మార్చే లక్ష్యంతో విజయవాడలో జరిగిన ఈ సదస్సులో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తుకు మైలురాయిగా నిలవనుంది.

శనివారం విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన ఈ సదస్సు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటనలు చేశారు. అమరావతిలో 'పాన్ ఐఐటీ వరల్డ్ కౌన్సిల్' ఏర్పాటు చేస్తున్నట్లు, డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు ఊతమిచ్చేలా రూ.500 కోట్లతో 'పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 100 మంది ఐఐటీయన్లతో ఒక గ్లోబల్ మెంటర్ల నెట్‌వర్క్‌ను కూడా ఏర్పాటు చేసి ఏపీలోని స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో భాగంగా క్యూ-శివ పేరుతో రూపొందించిన ఐదు మినీ టెస్టింగ్ క్వాంటం కంప్యూటర్లను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్, చండీగఢ్ యూనివర్సిటీ సహకారంతో రూపొందించిన ఈ కంప్యూటర్లతో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్‌ను కూడా ఆవిష్కరించారు. 'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌ను సృష్టించేలా క్వాంటం కంప్యూటర్ల తయారీకి శ్రీకారం చుట్టడం రాష్ట్రంలో డీప్‌టెక్ ఉత్పత్తుల తయారీ సామర్థ్యానికి నిదర్శనమని సీఎం అన్నారు. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కాంపోనెంట్లు మచిలీపట్నంలోనే లభిస్తున్నాయని క్యూబిట్ సంస్థ సీఈఓ వివరించడం గమనార్హం. దేశ నిర్మాణంలో ఐఐటీయన్ల పాత్ర కీలకమని, వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు వారి మేధస్సును వినియోగించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "ఇప్పటివరకు సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడుకున్నాం. ఇకపై ప్రపంచం అమరావతి క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుకుంటుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతిలో ఐబీఎం-టీసీఎస్-ఎల్అండ్‌టీ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్లు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్లను, వాటి పరికరాలను ఇక్కడే తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఏపీ ఎదగాలని ఆకాంక్షించారు.

**పాన్ ఐఐటీ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు**రెండు రోజుల మేధోమథనం అనంతరం విడుదల చేసిన ఉమ్మడి డిక్లరేషన్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పాన్ ఐఐటీ వరల్డ్ కౌన్సిల్: అమరావతి కేంద్రంగా ఇది ఏర్పాటవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 5 లక్షల మంది ఐఐటీయన్లను అనుసంధానిస్తూ ఏపీ అభివృద్ధికి ఈ నెట్‌వర్క్ పనిచేస్తుంది. టెక్నాలజీ బదిలీ: 23 ఐఐటీలు, 25 ఇన్నోవేషన్ హబ్‌ల నుంచి టెక్నాలజీలను గుర్తించి ఏపీలోని పరిశ్రమలు, స్టార్టప్‌లకు అందుబాటులోకి తెస్తారు. నైపుణ్యాభివృద్ధి: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను పాన్ ఐఐటీ ఎకోసిస్టంతో అనుసంధానించి పరిశోధన, నైపుణ్యాలను బలోపేతం చేస్తారు. స్టార్టప్‌లకు ప్రోత్సాహం: 2030 నాటికి రాష్ట్రంలో కనీసం 50 డీప్‌టెక్ స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడమే లక్ష్యంగా 100 మంది ఐఐటీ మెంటర్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తారు. పెట్టుబడుల ఆకర్షణ: క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక డీప్‌టెక్ పాలసీ ప్యాకేజీని అమలు చేస్తారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో వివిధ ఐఐటీల డైరెక్టర్లు, సీఈఓలు, వెంచర్ క్యాపిటలిస్టులు పాల్గొన్నారు. ఇంధనం, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి భద్రత వంటి పలు కీలక రంగాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. ప్రతి ఏడాది పాన్ ఐఐటీ సమ్మిట్ నిర్వహించాలని సీఎం ఈ సందర్భంగా ప్రతిపాదించారు.

# ఈనెల 10నుండి బతుకమ్మ వేడుకలు

### 18వరకు అత్యంత వైభవంగా నిర్వహణ
### రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సంజయ్ జాజు వెల్లడి
### బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

తెలంగాణా సంస్కృతీ ప్రత్యేకత గాంచిన బతుకమ్మ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ఈనెల 18 వ తేదీన సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్‌ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సిఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈసారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్, సీపీ హైదరాబాద్ వీసీ సజ్జనార్, పంచాయితీ రాజ్ కమిషనర్ దివ్య, జిహెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి, సీపీ మల్కాజిగిరి బి.సుమతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), హైదరాబాద్ జోయెల్ డేవిస్, స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ముకుంద రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ షేక్ యాస్మీన్ బాషా, జలమండిలి అశోక్ రెడ్డి, టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, శిల్పారామం, సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి, ప్రత్యేక అధికారి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ఘోర ప్రమాదం..

తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో శనివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో విషాదం నెలకొంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, శ్రీసిటీలోని ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో ఉన్న వాటర్ బాయిలర్ శనివారం ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోయింది. ఈ పేలుడు ధాటికి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ వారు కన్నుమూశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తికి ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన అన్ని రకాల సాయం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఇది చాలా విషాదకరమైన సంఘటన అని పేర్కొన్నారు. "మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాను. ప్రభుత్వం మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటుంది" అని లోకేశ్ హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర హోంమంత్రి అనిత కూడా ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించడంతో పాటు, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

# 3 లక్షల ఇళ్లకు శంకుస్థాపన..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 28 నెలల కాలంలో ఇప్పటికే 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది. గతేడాది నవంబరులో 3 లక్షలు, ఈ ఏడాది మార్చిలో 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించిన ప్రభుత్వం, ఇప్పుడు మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఇటీవలే ఈ 3 లక్షల ఇళ్లను కేటాయించింది. దీంతో ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయంలో, వచ్చే ఏడాది మార్చి నాటికి మరో 4.20 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**దేశంలోనే తొలిసారిగా 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ** ఈ కార్యక్రమంతో పాటు, గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టుకు కూడా చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, సీఎస్ఐఆర్-సీబీఆర్ఐ (రూర్కీ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో 177 ఇళ్లను నిర్మించనున్నారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా అత్యంత వేగంగా, తక్కువ శ్రమతో నిర్మాణం పూర్తి చేయడం, నిర్మాణ వ్యర్థాలను తగ్గించడం, నాణ్యత, పటిష్ఠతను పెంచడం సాధ్యమవుతుందని అధికారులు వివరిస్తున్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు** సీఎం చంద్రబాబు ఆదివారం ఉదయం 10:15 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 10:35 గంటలకు బుర్రిపాలెం చేరుకుంటారు. ఉదయం 10:40 గంటలకు 3డీ ఇళ్ల నిర్మాణ పైలట్ ప్రాజెక్టుకు భూమిపూజ చేసి, అనంతరం లబ్ధిదారులతో సమావేశమవుతారు. 11:10 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 1:35 గంటలకు తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దిశగా భారత్ కీలక అడుగు..

అందాయని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సిబిహా తెలిపారు. భారత్, అమెరికా, టర్కీ, ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనల్లో.. భారత్ ప్రతిపాదన అత్యంత సమగ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

**భారత్ ప్రతిపాదనలో ఏముంది?** భారత్ ప్రతిపాదన వివరాలను పూర్తిగా బయటపెట్టలేదు. అయితే ఉక్రెయిన్ ప్రకారం.. ఇంధన రంగంతో పాటు నల్ల సముద్రంలో కాల్పుల విరమణకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంధన కేంద్రాలు, ఓడరేవులపై దాడులు నిలిపివేయడం కూడా కీలక అంశంగా ఉంది. నల్ల సముద్రంలో నౌకాయానం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సజావుగా సాగేందుకు ఇది ఉపయోగపడే అవకాశం ఉంది.

**నాలుగు ప్రతిపాదనలు**రష్యా-ఉక్రెయిన్ కాల్పుల విరమణ కోసం ప్రస్తుతం నాలుగు దౌత్య ప్రతిపాదనలు చర్చలో ఉన్నాయి. టర్కీ, ఈజిప్ట్ కలిసి నల్ల సముద్రంలో ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు వీలు కల్పించే సంధిని ప్రతిపాదించాయి. అమెరికా ఇంధన మౌలిక వసతులపై దాడులు నిలిపివేయడంపై దృష్టి పెట్టింది. భారత్ ప్రతిపాదన మాత్రం ఇంధన రంగం, నల్ల సముద్రం అంశాలను కలిపి చూస్తోంది.

**ఉక్రెయిన్ ఏం చెబుతోంది?** కాల్పుల విరమణలో ఇంధన రంగం, నల్ల సముద్రం రెండూ కలిసే ఉండాలని ఉక్రెయిన్ కోరుతోంది. ఓడరేవులు సహా అన్ని ఇంధన మౌలిక వసతులపై దాడులు పూర్తిగా ఆగాలని సిబిహా స్పష్టం చేశారు. అదే సమయంలో యుద్ధ ప్రాంతం వెంట షరతులు లేని కాల్పుల విరమణను కూడా పరిశీలించేందుకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని తెలిపారు.

**మోదీపై పుతిన్ ప్రశంసలు** ఈ పరిణామాల మధ్య రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ప్రధాని నరేంద్ర మోదీ శాంతి ప్రయత్నాలను ప్రశంసించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశాన్ని మోదీ పదేపదే ప్రస్తావిస్తున్నారని ఇటీవల ఓ కార్యక్రమంలో చెప్పారు. ఇరువైపులా ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం మోదీకి మంచి ఆలోచనలు ఉన్నాయని పేర్కొన్నారు. శాంతియుతంగా, త్వరగా సమస్య పరిష్కారం కావాలని మోదీ కోరుతున్నారని పుతిన్ అన్నారు.

**ముందున్న సవాలు ఏంటి?** భారత్ ప్రతిపాదనకు ఉక్రెయిన్ సానుకూలంగా స్పందించినా.. కాల్పుల విరమణ అమలుకు రష్యా అంగీకారం కూడా కీలకం. ప్రస్తుతం నాలుగు ప్రతిపాదనలపై చర్చలు కొనసాగుతున్నాయి. వాటిలో ఏది ఆచరణలోకి వస్తుందన్నది రాబోయే దౌత్య చర్చలపై ఆధారపడి ఉంటుంది.

# బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

బీసీలకు రాజ్యాధికారం దక్కకూడదనే ఉద్దేశంతోనే గతంలో వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకుందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటాపై గతంలో కోర్టు తీర్పు ఇస్తే, దానిపై అప్పటి జగన్ ప్రభుత్వం ఎందుకు పోరాడలేదని ఆయన ప్రశ్నించారు. బీసీలకు వైసీపీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తోందని తెలిపారు. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందే తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. బీసీలు ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమని స్పష్టం చేశారు. టీడీపీకి బీసీలే వెన్నెముక అని, తమది బీసీల పార్టీ అని అన్నారు. జగన్ అండ్ కో ఆటలు ఇకపై చెల్లవని హెచ్చరించారు.

# సీఎన్‌జీ నింపుతుండగా కారులో భారీ పేలుడు..

### ఈ 3 జాగ్రత్తలు తప్పక పాటించాలి!

గుజరాత్‌లోని వడోదర జిల్లాలో సీఎన్‌జీ నింపుతుండగా ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. నేషనల్ హైవే-48పై కర్జన్ సమీపంలోని సీఎన్‌జీ స్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. పేలుడు ధాటికి కారు పూర్తిగా దెబ్బతినడంతో పాటు సమీపంలోని వాహనాలు, స్టేషన్ పరికరాలు కూడా దెబ్బతిన్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సీఎన్‌జీ నింపే సమయంలో డ్రైవర్ కారుకు దూరంగా ఉండటం, స్టేషన్ సిబ్బంది కూడా సురక్షిత దూరంలో ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. సమీపంలో ఉన్న మరో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి.

**అసలు కారణం ఏంటి?** ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. సీఎన్‌జీ కిట్‌లో గ్యాస్ లీకేజీ లేదా సిలిండర్ వాల్వ్‌లో లోపం కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే దర్యాప్తు పూర్తయ్యే వరకు ఏ ఒక్క కారణాన్ని ఖరారు చేయలేమని అధికారులు చెబుతున్నారు. కారు సీఎన్‌జీ కిట్, సిలిండర్, వాల్వ్‌ల పరిస్థితితో పాటు రీఫ్యూయలింగ్ సమయంలో పాటించిన భద్రతా నిబంధనలను అధికారులు పరిశీలిస్తున్నారు.



# చేపల చెరువులకు పన్నులు రద్దు చేయాలి

**మత్స్యకార సంక్షేమాన్ని విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం**

**రాయలసీమ మత్స్యకారులపై తీవ్ర వివక్ష**

**జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త శ్రీనివాసులు డిమాండ్**



**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావంతో ఉపాధి కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవడానికి ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాల పరిధిలోని చేపల చెరువులపై విధిస్తున్న పన్నులను తక్షణమే రద్దు చేయాలని జాతీయ మత్స్యకారుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు బెస్త శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు నగరంలోని సంఘ జిల్లా కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బెస్త శ్రీనివాసులు మాట్లాడుతూ, 'ఎల్ నినో' ప్రభావంతో జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు పూర్తిగా అడుగంటిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి వనరులు లేక చేపల పెంపకం పూర్తిగా నిలిచిపోయిందని, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలు బతుకుదెరువు కోసం పొరుగు ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందని తెలిపారు.

**రాయలసీమపై సవతి తల్లి ప్రేమ:** వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అండగా నిలవాల్సిన 'మత్స్యకార భరోసా' పథకం అమలులో కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాంత మత్స్యకారులపై తీవ్ర వివక్ష చూపుతోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా మత్స్యకార సహకార సంఘాలకు నయాపైసా నిధులు విడుదల చేయలేదని దుయ్యబట్టారు. ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మత్స్యకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. తీవ్ర వర్షాభావం దృష్ట్యా మత్స్యకార సహకార సంఘాలకు విధించే లీజు, ఇతర పన్నులను తక్షణమే రద్దు చేసి, ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ద్వారా మత్స్యకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు తెలుగు నాగరాజు, బెస్త కమల, తెలుగు కన్నా, బెస్త విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని పార్క్ ల్లో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరంలోని పార్క్ ల్లో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.శనివారం స్థానిక డాక్టర్స్ కాలనీ లోని సంస్కృతి పార్క్, కిషన్ నగర్ పార్క్, మాధవ్ నగర్ లోని సైన్స్ పార్క్ లలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పార్కులను పరిశీలిస్తూ, అన్ని పార్క్ లలో బెంచ్ లు, లైటింగ్, వ్యాయామానికి సంబంధించిన పరికరాలు, పిల్లల ఆటలకు సంబంధించిన పరికరాలు తదితర మౌలిక వసతులను కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కర్నూలు నగర ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా పార్క్ ల్లో సుందరీకరణ పనులను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పచ్చదనం పెరిగే విధంగా మొక్కలను పెద్ద ఎత్తున నాటాలన్నారు..ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు పార్కులను సద్వినియోగం చేసుకునేలా అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్దూ కంప్యూటర్ సెంటర్లకు అత్యాధునిక కంప్యూటర్ల పంపిణీ





**మంత్రి ఎన్ఎండి ఫరూక్ , ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సుబ్లి**

**ముస్లిం మైనార్టీ యువతకు సాంకేతిక విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**రాయలసీమ ప్రాంతానికి పెద్దపీట..**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి ఆధ్వర్యంలో నూతన ప్రాజెక్టులు**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 03 ( నంది పత్రిక )**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణా కేంద్రాలకు సరికొత్త, అత్యాధునిక కంప్యూటర్లను సమకూరుస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సుబ్లి వెల్లడించారు. నంద్యాలలోని ఎన్టీఆర్ షాదీఖానా సమీపంలో గల ఉర్దూ కంప్యూటర్ సెంటర్తో పాటు పలు కేంద్రాలకు నూతన కంప్యూటర్ల కేటాయింపు కార్యక్రమం మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారి సమక్షంలో నంద్యాల మంత్రిగారి క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 2016 లోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని ఉర్దూ అకాడమీ కంప్యూటర్ సెంటర్లకు కంప్యూటర్లను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు 2026 మళ్లీ చంద్రబాబు గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్రంలోని 36 కంప్యూటర్ కేంద్రాలకు నెక్స్ట్-లెవల్, హై-ఎండ్ కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కేంద్రాలలో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు తదితర స్వంత భవనాలు ఉన్న 5 సెంటర్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని అన్నారు . ఒక్కో కేంద్రానికి 12 నూతన కంప్యూటర్లతో పాటు పాతవి కలుపుకుని దాదాపు 15 కంప్యూటర్లతో అత్యాధునిక ల్యాబ్‌లను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాబోయే కాలమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు ఆధునిక సాంకేతికతదే కాబట్టి, ఉర్దూ భాషతో పాటుగా ముస్లిం యువతకు నూతన టెక్నాలజీలపై శిక్షణ ఇచ్చి, వారిని అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో ఉద్యోగాలకు సమర్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. హిందీ, ఉర్దూ భాషా పరిజ్ఞానంతో పాటు ఆధునిక కంప్యూటర్ నైపుణ్యాలు ఉంటే దేశవ్యాప్తంగా అపారమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు .ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ సుబ్లి మాట్లాడుతూ గత 45 ఏళ్లుగా ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభజన తర్వాత కూడా మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక నాయకుడు మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారని, ఆయన అందించిన ప్రోత్సాహం, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో ఉర్దూ అకాడమీలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు . ఈ అవకాశాన్ని మైనార్టీ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్ చాబోల్ ఇలియాజ్, అంజద్ భాషా సిద్ధికి , అస్మద్దీన్ , మిద్దె హుసేని పలువురు తెదేపా నాయకులు, మైనార్టీ నేతలు, ఉర్దూ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ ఇమ్మాన్యుయేల్

**వెలుగోడు అక్టోబర్ 03 (నందిపత్రిక):** వెలుగోడు పట్టణంలోని స్థానిక 'లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' ప్రాంగణంలో ఆదివారం (అక్టోబర్ 4న) ఉదయం 10:30 గంటలకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్ ఎం ఎఫ్ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. మైనారిటీ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ కంపాషన్ ఫర్ యంగ్ సొసైటీ మరియు 'శాంతిరామ్ హాస్పిటల్' సంయుక్త సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అర్హులైన నిపుణులైన వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు మరియు వైద్య సలహాలు అందించబడతాయి. ఉచిత ఆపరేషన్లు: ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న అర్హులైన రోగులకు శాంతిరామ్ హాస్పిటల్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించబడును. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా తమ వెంట ఆధార్ కార్డు మరియు ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న గ్రామీణ ప్రజలు, పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం ఎఫ్ ఇమ్మాన్యుయేల్ కోరారు. మరిన్ని వివరాలకు 9603527445, 8333945807 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఆచార్య చాణక్య బిసినెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రభంజనం

**రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకులతో సత్తా చాటిన విద్యార్థులు**





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 3 ( నంది పత్రిక )**నంద్యాల, క్రాంతినగర్ శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆచార్య చాణక్య బిజినెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఒలింపియాడ్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. 9వ తరగతి విద్యార్థి జి. సి .సంతోష్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్ 8వ తరగతి విద్యార్థి ఎన్. కార్తీక్ రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంక్ సాధించి పాఠశాల గౌరవాన్ని మరింత పెంచారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చైర్మన్ సుధాకర్ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెమెంటో మరియు మెడల్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఐఐటీ ప్రోగ్రాం బృందం మరియు ఉపాధ్యాయులను కూడా చైర్మన్ సుధాకర్ అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకులు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల కృషికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించేలా వారికి నిరంతరం ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం అందిస్తాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై కలెక్టర్ మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల కింద మంజూరైన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులకు గడువు నిర్దేశించుకుని, వారానికి ఒకసారి పురోగతి పై సమీక్ష నిర్వహించుకోవాలన్నారు.. నిర్ణయించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయా, ఆశించిన స్థాయిలో పురోగతి సాధిస్తున్నారా అనే అంశాలను అధికారులు నిరంతరం సమీక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కర్నూలు నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 30 నాటికి నిర్దేశించిన పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని, అవసరమైతే నాణ్యతా తనిఖీలు నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించని పనులను నిలిపివేసే చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. నగరానికి దీర్ఘకాలికంగా నీటి భద్రత కల్పించేందుకు ప్రస్తుత నీటి వనరులతో పాటు ప్రత్యామ్నాయ వనరులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్మార్ట్ సిటీ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కర్నూలు నగరంలో స్మార్ట్ బస్ షెల్టర్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కెనాల్ పరిసరాలను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు నగరంలో అమృత్--1.0 పథకం కింద మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. నగరంలో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, పార్కులు, పచ్చదనం, వీధి దీపాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ప్రతి డివైడర్, మెరిడియన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మొక్కల సంరక్షణలో లోపాలను గుర్తించి నెల రోజుల్లోగా స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డి ఈ, ఏ ఈ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మీ భూమి – మీ హక్కు

## ప్రజల ఆస్తులకు.. ప్రభుత్వ రాజముద్ర





**నంది పత్రిక ఆత్మకూరు..** నేడు ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వైసీపీ హయంలో తప్పుల తడకగా రీసర్వే... ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మతో కుట్రలుల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల ఆస్తులు కాజేసేందుకు నాడు వైఎస్ జగన్ కుట్రఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాం.పారదర్శంగా రీ సర్వే చేయించి, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నాం.రూ.30 కోట్లతో బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథకం నుంచి వెంకటాపురం, బైర్లుటి, కృష్ణాపురం, అమలాపురం, శ్రీపతిరావుపేట,ఇందిరేశ్వరం గ్రామాల్లోని మరో ఐదువేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూపకల్పన.అన్నదాతల సంక్షేమమే ఎన్డీయే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయేప్రభుత్వం.నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా అధిక నిధులతో ఆత్మకూరు మండలాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అభివృద్ధిపనులుచేపడుతున్నాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధి చేసే నాయకులకు ఆసరాగా నిలవండి. వెంకటాపురం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వాఖ్య. ఈ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో బిజెపి నాయకురాలు షబానా జనసేన నాయకుడు శ్రీరాములు టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోషణతోనే ఆరోగ్యకరమైన బాల్యం





## సీడీపీఓ శంషాద్ బేగం

**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 3** డోన్ అర్బన్ కొత్త పేట 13వ అంగన్వాడి సెంటర్ నందు 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ శంషాద్ బేగం తెలిపారు. ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, పరిశుభ్రమైన ఆహారం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. పోషకాహారం పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరమని, చిన్న వయస్సులోనే సరైన ఆహారపు అలవాట్లు పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బందిపై ఉందన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ తాజా, పోషక విలువలున్న భోజనం అందించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మెనూ చార్ట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసి, దాని ప్రకారం పిల్లలకు ఆహారం అందేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. భోజనం తయారీ, వడ్డింపు సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని, తాగునీరు, చేతులు కడుక్కోవడం వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. భోజనం ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారాన్ని వృథా చేయకుండా తీసుకోవడం వంటి మంచి అలవాట్లను చిన్నారుల్లో పెంపొందించాలని తెలిపారు. సీజన్‌కు అనుగుణంగా లభించే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, పండ్లు వంటి పోషక పదార్థాలను ఆహారంలో చేర్చడం ద్వారా పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ఆహారపు అలవాట్లను గమనించి, ఇంటి వద్ద కూడా సమతుల ఆహారం అందించాలని సూచించారు. సమాజ భాగస్వామ్యంతో పోషణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె కోరారు. స్థానికంగా లభించే తక్కువ ఖర్చు, అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల వినియోగంపై కూడా కుటుంబాలకు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వారి ఎత్తు, బరువులను కచ్చితంగా కొలిచి నమోదు చేయాలని తెలిపారు. వయస్సుకు తగిన ఎదుగుదల ఉందా లేదా అన్నది గుర్తించేందుకు ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పిల్లల పోషక స్థితి, పోషణ శక్తి గురించి తల్లిదండ్రులకు వివరించి, అవసరమైన సూచనలు అందించాలన్నారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, అవసరమైతే వైద్య సిబ్బంది సూచనల మేరకు తదుపరి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్య రికార్డులను సక్రమంగా నిర్వహించడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించవచ్చని తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలు ప్రతి చిన్నారి ఆరోగ్య వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేసి, తల్లిదండ్రులతో పంచుకోవాలని సీడీపీఓ తెలిపారు. పిల్లల్లో బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, తరచూ అనారోగ్యానికి గురికావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. తల్లులు పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం వయస్సుకు అనుగుణంగా అదనపు ఆహారం అందించడం వల్ల ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని వివరించారు. అదనపు ఆహారాన్ని తక్కువ పరిమాణంలో ప్రారంభించి, క్రమంగా పెంచాలని, పిల్లలకు బలవంతంగా ఆహారం పెట్టకుండా ప్రేమతో అలవాటు చేయాలని సూచించారు.

అదేవిధంగా ప్రధానమంత్రి మాతృ వందన యోజన, పోషణ కార్యక్రమాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భధారణ సమయంలో వైద్య పరీక్షలు, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, సమతుల ఆహారం, విశ్రాంతి వంటి అంశాలపై మహిళలకు సూచనలు ఇవ్వాలని అన్నారు. తల్లులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు అంగన్వాడీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా చిన్నారులకు మెరుగైన పోషణ అందించవచ్చని సీడీపీఓ శంషాద్ బేగం పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలకు పోషకాహారం కీలకమని, ఈ విషయంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే పోషణ కార్యక్రమాలకు తల్లిదండ్రులు హాజరై, తమ పిల్లల ఆరోగ్య వివరాలను తెలుసుకోవాలని సూచించారు. పోషకాహారంపై అవగాహన పెంచడం ద్వారా భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం రోజువారీ ఆహారంలో వైవిధ్యాన్ని పాటించి, పిల్లలకు అవసరమైన పోషకాలు అందేలా చూడాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో సందు రమణ, మోహన్ గౌడ్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరమేశ్వరమ్మ , అంగన్వాడీ కార్యకర్తలు సుమలత, మల్లిక, శ్రీలత, విజయలక్ష్మి, ఫాతిమా, హేమలత, రాజేశ్వరి, హుస్సేన్ బి,ప్రమీల,సుజాత, ఆదిలక్ష్మి, లక్ష్మీదేవి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది మధుసూదన్, అమర్ సిబ్బంది పాల్గొన్నారు.



# డోన్ నియోజకవర్గంలోని మూడు మండలాలు కరువు మండలాలుగా ప్రకటన



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 3**డోన్ నియోజకవర్గంలోని డోన్, బేతంచర్ల, ప్యాపిలి మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించింది. వర్షాభావ పరిస్థితులతో పంటలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ నిర్ణయం కొంత ఊరట కలిగించనుంది. కరువు మండలాలుగా ప్రకటించడంతో రైతులకు ప్రభుత్వం నుంచి అందే సహాయక చర్యలు, పరిహారం, పంటల బీమా ప్రయోజనాలు వేగంగా అందే అవకాశం ఉంది.నియోజకవర్గంలో ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో సాగు పనులు మందగించాయి. వర్షాలు ఆలస్యంగా కురవడం, పలుమార్లు వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు దిగుబడులు లేక ఆర్థికంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రైతులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.కరువు మండలాల ప్రకటనతో రైతులకు సుమారు రూ.220 కోట్ల మేర ఇన్సూరెన్స్ పరిహారం అందే అవకాశం ఉందని చాణా సునీత, చాా శ్రీనివాస్ రెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి వివరించారు. పంటల నష్టం, సాగు విస్తీర్ణం, రైతుల వివరాలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, అర్హత కలిగిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నారు. పంటల బీమా పథకం కింద రైతులకు అందాల్సిన పరిహారం విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు తెలిపారు.రైతులకు ఇన్సూరెన్స్ పరిహారం త్వరితగతిన అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను సూచించారు. గ్రామాల వారీగా పంట నష్టం వివరాలను సేకరించి, అర్హులైన రైతుల జాబితాలను పారదర్శకంగా రూపొందించాలని అన్నారు. రైతులు సమర్పించాల్సిన పత్రాలు, బ్యాంకు ఖాతా వివరాలు, పంటల నమోదు తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు తాగునీరు, సాగునీరు, పశువులకు మేత, తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగు చేసే పంటలపై సూచనలు అందించాలని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కరువు మండలాల ప్రకటనతో రైతులకు పంటల బీమా పరిహారంతో పాటు ప్రభుత్వం నుంచి లభించే ఇతర సహాయ పథకాలు అందే అవకాశం ఉంది. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. కరువు పరిస్థితుల వల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అందించే సహాయాన్ని అర్హులైన ప్రతి రైతుకు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతం

**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలంలో సెప్టెంబర్ నెల 29 వ తేదిన మండలంలోని 43 ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎంసీ ఎన్నికలు జరిగాయి. అయితే అందులో 5 పాఠశాలలో వివిధ కారణాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. వాయిదా పడిన కొక్కెరంచ, కేజీబీవీ, శివపురం, సింగరాజు పల్లె గ్రామాలలోని పాఠశాలలో శనివారం ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి కె.నాగరాజు తెలిపారు. కొత్తపల్లి కేజీబీవీలో ఎన్. పుల్లయ్య, ఎం. సాలమ్మ, ఎంపీపీఎస్ శివపురంలో లింగేశ్వర గౌడ్, నందిని, ఎంపీపీఎస్ స్పెషల్ సింగరాజు పల్లెలో పి.రాజు, చంద్రకళ, జెడ్పీహెచ్ఎస్ శివపురంలో రాముడు, శాంతమ్మలు, కొక్కెరంచ ప్రాథమికోన్నత పాఠశాలలో అచ్చుగట్ల రమణయ్య, కాటేపోగు సావిత్రిలు చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నుకో బడ్డారని తెలిపారు.

## మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు

**-రుచికరమైన భోజనం వడ్డించాలి**

**- తహసీల్దార్ ఉమారాణి**



**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం క్రింద అందిస్తున్న భోజనాన్ని ప్రభుత్వం కేటాయించిన మెనూ ప్రకారం ఇవ్వాలని, మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శనివారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ముందుగా ఆ వంటగది, వంట పాత్రలు. వంటగది పరిసరాలను పరిశీలించారు. భోజన పధార్థాలను రుచి చూసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిర్వహకులు మెనూ పాటిస్తూ, రుచికరమైన, నాణ్యమైన అహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. పరిసరాలను, గదిని, పాత్రలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. విద్యార్థులకు సరైనా, నాణ్యమైన భోజనం అందించకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## మంత్రి ఫరూక్, కలెక్టర్ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు




**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3:** బండి ఆత్మకూరు మండలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద అంగన్వాడీ టీచర్లు అవార్డులు అందుకున్నారు. ఏ కోడూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రం మూడు టీచర్ ముత్యాలమ్మ, జీ లింగాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 3 టీచర్ ఎస్ రుక్సానా లకు అవార్డులు దక్కాయి. గత సంవత్సరం 2025లో కూడా బండి ఆత్మకూరులోని అంగన్వాడీ కేంద్రం 3 టీచర్ శశికళకు, కాకునూరు గ్రామం అంగన్వాడి కేంద్రం 2 టీచర్ రమణమ్మ కు కూడా స్వర్ణాంధ్ర స్వచంద్ర కింద అవార్డులు దక్కాయి. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లు అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అవార్డులు పొందిన అంగన్వాడి టీచర్లకు మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి గనియ,ఐసిడిఎస్ పిడి లీలావతి, సూపర్వైజర్ రమాదేవి తదితరులు అభినందించారు.

## ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి : సీఐటీయు



**కొత్తపల్లి :** ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26వేలు మరియు చట్టబద్ధమైన సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం మండల కన్వీనర్ కే దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తపల్లి ,ఎర్రమటం పి హెచ్ సి నందు అక్టోబర్ 6వ తేదీన జరిగే ఆశా డేను అదే నెలలో మరొక తేదీన జరపాలని కోరుతూ వైద్యాధికారి డాక్టర్.దీపనాగమణి, డాక్టర్.గులాబ్నా కి వినతిపత్రం అందించారు అనంతరం మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించాలని, చట్టబద్ధమైన సెలవులు కల్పించాలన్నారు. ఆశాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి 5వ తేదీన ఆశా వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఒప్పంద పత్రాల జీవోలును వెంటనే ఇవ్వాలన్నారు. ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రమాదేవి, సోమేశ్వరి, లలితమ్మ, స్వరూప, పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కుట్రపూరితం..

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్ రాజ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వివాదాస్పదమైన ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# నాయకత్వమే ఆకర్షణ కోట్ల ప్రభావంతో భారీగా టీడీపీలో చేరికలు..





**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 3** డోన్ మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరో కీలక అడుగు పడింది. చనుగొండ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేవేంద్ర ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలు, ఇంద్రంపల్లె గ్రామానికి చెందిన మరో 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. మొత్తం 50 కుటుంబాలు టీడీపీలో చేరడంతో ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం కుటుంబంలోకి సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ వైపు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో మంచి స్పందనను పొందుతున్నాయని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని కోట్ల అన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది టీడీపీలో చేరి పార్టీని బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీలో చేరిన నూతన సభ్యులు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవేంద్ర మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతోనే తాము టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలుగుదేశం ప్రభుత్వం చూపుతున్న చొరవ తమను ఆకట్టుకుందని అన్నారు. పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

టీడీపీ నాయకులు మాట్లాడుతూ, డోన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోట్ల నాయకత్వంలో పార్టీకి ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో ఎమ్మెల్యే కొనసాగిస్తున్న ప్రత్యక్ష సంబంధం కారణంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## చెంచు గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**నంది పత్రిక ఆత్మకూరు** నేడు ఆత్మకూరు మండల ఎంపిడివో కార్యాలయ ఆవరణం నందు చెంచు గిరిజన ఉద్యానవన రైతులకు ఐ టి డి ఏ ఆధ్వర్యంలో పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి .ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకొని చెంచులు వ్యవసాయంలో రాణించాలి.ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు గార్ల సహకారంతోరాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి చెంచు కుటుంబానికి పక్కా గృహాలు అందిస్తాం.ప్రతి గూడెంలో మౌలికవసతుల కల్పించాం. విద్యా వైద్య సదుపాయాలను మెరుగుపరిచాం. చెంచుల అభివృద్ధికోసం దేశంలోనే మొట్టమొదటి సారి ఐ టి డి ఏ ను ఏర్పాటు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారిది.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అధికారులు ఐ టి డి ఏ అధికారులు మండల నాయకులు చెంచు గిరిజన కార్యకర్తల పాల్గొన్నారు



# గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలి: సీఐటీయూ



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం గ్రామ సేవకుల సంఘం మండల అధ్యక్షులు కలాం భాష మండల కార్యదర్శి దినేష్ కుమార్ తెలిపారు. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామ సేవకుల జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గ్రామ సేవకుల జీవితాలు మారడం లేదు అన్నారు. గ్రామీణ స్థాయిలో రెవెన్యూ పరిపాలన కు సహాయకులుగా పనిచేస్తూ గ్రామంలో భూములు రెవెన్యూ రికార్డులు పంటలు పన్నుల పనులు చేయడంలో కీలకంగా ఉండడం జరుగుతుంది అన్నారు. ప్రకృతి విపత్తులు తదితర పనులలో రెవెన్యూ అధికారులకు సహాయం చేస్తూ గ్రామీణ సమాచారాన్ని మొత్తం అందిస్తున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ సేవకులకు నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు అన్నారు. ప్రభుత్వం వెంటనే పే స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేవలం 10500 రూపాయలతో కుటుంబాలను పోషించుకుంటూ నిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు గ్రామ రెవెన్యూ సహాయకుల జీవితాల్లో మాత్రం ఏ మాత్రం మార్పు లేదు అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ నిరాశకు గురి అవుతున్నారు. గ్రామ సేవకులకు కనీస వేతనాలు అమలు చేయాలి. వీఆర్ఏలను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సేవాకాలాన్ని పరిగణలోకి తీసుకొని ప్రమోషన్లు జీతం పెంచాలని డిఏ వంటి ప్రయోజనాలు కల్పించాలని తెలిపారు. డి ఎ వంటి ప్రయోజనాలు కల్పించాలి కుటుంబానికి రక్షణ కల్పించే పెన్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి అర్హత ఉన్న వీఆర్ఏలకు ఆ శాఖలో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మాదిరిగా వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అన్నారు. ఈ.ఎస్.ఐ పిఎఫ్ కల్పించాలి , ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలి పదవీ విరమణ ప్రయోజనాలు అమలు చేయాలి పని భారాన్ని తగ్గించాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామ సేవకులకు గౌరవ వేతనం పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు వెంటనే వేతనాలు పెంచి ఇతర సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సలాం, విజయుడు, అమ్మని, మద్దిలేటి, ఈలమ్మ, శంకర్, నాగన్న, షాజహా, మియాస, ఓబులేసు, నాగన్న మండలంలోని గ్రామ సేవకులు పాల్గొన్నారు.

## మోకాళ్ల మీద దండాలు పెడుతూ వీఆర్ఏల నిరసన



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3:** సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న సమ్మె కార్యక్రమం శనివారం నాటికి 18 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా బండి ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకులు మోకాల మీద వంగి దండం పెడుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ వేడుకొన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ పెద్దన్న, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నారాయణపూర్ మండలం అధ్యక్షుడు బి శేషు తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆందోళనతో పాటు విచారం వ్యక్తం చేశారు.

# జల జీవన్ మిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



మన్నె సుబ్బారెడ్డి

**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 3** జల జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీన ప్రొద్దుటూరులో నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో కమలాపురం నియోజకవర్గంలో జనసమీకరణకు కూటమి నాయకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమలాపురం నియోజకవర్గ జనసమీకరణ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు పుత్తా నరసింహారెడ్డితో కలిసి కమలాపురం నియోజకవర్గం లోని మండలాల ముఖ్య కూటమి నాయకులతో సమావేశమయ్యారు. సమావేశంలో జల జీవన్ మిషన్ ప్రాధాన్యత, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రొద్దుటూరు కార్యక్రమానికి ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించే అంశాలపై చర్చించారు.పంచాయతీల వారీగా జనసమీకరణ చేపట్టాలని నాయకులకు సూచించారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వారికి అవసరమైన బస్సు సౌకర్యం, భోజనం, తాగునీరు తదితర ఏర్పాట్లు సమన్వయంతో చేయాలని నిర్ణయించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, వసతి, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ, జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి నల్లా ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కీలకమైనదని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రొద్దుటూరు పర్యటనను విజయవంతం చేయడం ప్రతి కూటమి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించి, పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చైతన్యపరచాలని సూచించారు. జనసమీకరణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మండల, గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.సీనియర్ టీడీపీ నాయకులు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ, జల జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. తాగునీటి సమస్య పరిష్కారంతో మహిళలు, వృద్ధులు, గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రొద్దుటూరులో జరిగే కార్యక్రమానికి కమలాపురం నియోజకవర్గం నుంచి భారీగా



ప్రజలను తరలించేందుకు అన్ని స్థాయిల్లో చర్యలు చేపడుతున్నామని తెలిపారు.సమావేశంలో మండలాల వారీగా జనసమీకరణ లక్ష్యాలు, పంచాయతీల వారీగా బాధ్యతలు, వాహనాల కేటాయింపు, భోజన ఏర్పాట్లు, ప్రజల రాకపోకల నిర్వహణ తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ప్రతి మండలానికి ప్రత్యేక బాధ్యులను నియమించి, కార్యక్రమం పూర్తయ్యే వరకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.కూటమి నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని అన్నారు. జల జీవన్ మిషన్ వంటి ప్రజోపయోగ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రొద్దుటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

## గాంధీ జయంతి సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ రెడ్డి కొట్టాల లో ప్రత్యేక కార్యక్రమాలు



**కాశినాయన, అక్టోబర్ 3 (నంది పత్రిక):**జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి విద్యార్థులకు గాంధీజీ జీవితం, ఆయన చేసిన సేవలు, సత్యం, అహింస, స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర గురించి వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు మహాత్మా గాంధీజీ వేషధారణ లో పాల్గొని గాంధీజీ సిద్ధాంతాలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులచే విద్యార్థులచే గాంధీజీ గొప్పతనాన్ని దేశానికి ఆయన చేసిన సేవలను తెలియజేసే గేయాలను ఆలపింపజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్ పి ఎస్ హెచ్ ఎం ఖదీర్ భాష ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, సేవ భావం, అహింస, నైతిక విలువలు పెంపొందేలా అవగాహన కల్పించారు. గాంధీజీ ఆశయాలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.




## న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సు 61 నుండి 62 ఏళ్లకు పెంపు

### న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి,అక్టోబరు3. నంది పత్రిక:**రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును పెంచుతూ ఈనెల 1వ తేదీన రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేసినట్లు న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ప్రస్తుతం ఉన్న న్యాయాధికారుల పదవీ విరమణ వయసు 61 నుండి 62 సంవత్సరాలకు పెంపు చేసినట్లు శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పెంపు 31-03-2026 నుండి అమల్లోకి వచ్చినట్లుగా భావించబడుతుందని పేర్కొంటూ రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో గెజిట్ ప్రచురణ కూడా ప్రచురించబడినట్లు మంత్రి తెలిపారు. కాగా గతంలో 01-11-2024 నుంచి అమలులోకి వచ్చేలా న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు

పొడిగించబడిన విషయం తెలిసిందేనని మంత్రి ఫరూక్ తెలిపారు. ఆ పిమ్మట భారత సర్వోన్నత న్యాయస్థానశీ సుప్రీం కోర్టు 05-08-2026వ తేదీన 1989 యొక్క డబ్ల్యు.పి.(సి) నెం.1022లో జారీచేసిన మధ్యంతర ఉత్తర్వు లో సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని, న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచే అంశాన్ని పునః పరిశీలించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడశీ జరిగిందన్నారు. దీనిపై 24-08-2026న జరిగిన పూర్తిస్థాయి సమావేశంలో ఏపీ హైకోర్టు ధర్మాసనం కూడా 62 ఏళ్లకు పెంచాలని తీర్మానించిందన్నారు.సుప్రీంకోర్టు, హైకోర్టు సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనతో గవర్నర్ ఆర్డినెన్స్ జారీ అయిందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.




## ఆళ్లగడ్డ డిఎస్పీగా రవికుమార్

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3 నంది పత్రిక** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ అధికారిగా రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆళ్లగడ్డలో డిఎస్పీగా పని చేస్తున్న శ్రీనివాసరావు ను మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. రవికుమార్ గతంలో కూడా ఆళ్లగడ్డ డిఎస్పీగా పని చేశారు.



# విజయవంతమైన ఐ.ఎమ్.ఏ మహిళా విభాగం రొమ్ము క్యాన్సర్ అవగాహన భారీ ర్యాలీ






**-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి,ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**-భారీ సంఖ్యలో పాల్గొన్న వైద్యులు,ఎస్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినులు**

**-ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యం: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**-ఐఎంఏ మహిళా వైద్యుల ప్రజా అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయం: జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 03 . (నంది పత్రిక ):** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలో అక్టోబర్ నెల ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం పురస్కరించుకుని వైద్యులు,కళాశాల విద్యార్థినులతో పట్టణంలో లిపింక్ వాకథన్" పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు.ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ,గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మద,నంద్యాల స్త్రీ వ్యాధులు, ప్రసూతి వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణిల నిర్వహణలో ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించారు.టౌన్ హాల్ వద్ద జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జండా ఊపి ర్యాలీ ప్రారంభించి, ర్యాలీ చివరి వరకు వైద్యులతో,విద్యార్థినులతో కలిసి నడిచారు.ప్రారంభంలో మహిళా వైద్యులు ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులకు లఘు నాటికల ద్వారా, ప్రసంగాల ద్వారా రొమ్ము క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాథమిక దశలో గుర్తించడానికి స్వీయ పరీక్ష విధానాలు వివరించారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ర్యాలీ ప్రారంభంలో ప్రసంగిస్తూ దేశంలో ప్రతి మహిళ రొమ్ము క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించడానికి స్వీయ పరీక్షలపై అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమన్నారు. తద్వారా ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో క్యాన్సర్ నుండి విముక్తి పొందడానికి ఆస్కారం ఉంటుంది అన్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యులు అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కలెక్టర్ రాజకుమారి ప్రసంగిస్తూ మహిళలలో వచ్చే రొమ్ము క్యాన్సర్,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పై అవగాహన ప్రతి ఒక్కరిలో పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆ దిశలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ,ఐఎంఏ సభ్యుల తో కలిసి ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించడానికి ప్రోత్సహిస్తామన్నారు. నంద్యాల వైద్యుల సేవా దృక్పథం అభినందనీయమన్నారు.ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ మాధవి, డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ సునీత, డాక్టర్ వసుధ,డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ గతంలో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించామని,పాఠశాలలలో, కళాశాలలో బాలికలకు, యువతులకు ఆరోగ్య రక్షణ అవగాహన కల్పించడం, మంచి,చెడు స్పర్శల గురించి తెలియజేయడం, పోషకాహార విలువల గురించి తెలపడం, సోషల్ మీడియా ప్రభావం, ఆత్మహత్యల నివారణలపై తరచు అవగాహన కార్యక్రమాలు "క్లినిక్ ల వెలుపల ఆరోగ్య రక్షణ"(కేర్ బియాండ్ క్లినిక్) పేరు మీద సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఐఎంఏ మహిళా వైద్యులు రొమ్ము క్యాన్సర్ నివారణలో స్వీయ పరీక్ష విధానాలపై రూపొందించిన కరపత్రాలను ఎంపీ, కలెక్టర్ ఆవిష్కరించారు.ర్యాలీలో పాల్గొన్న వారందరికీ ఐఎంఏ పింక్ క్యాప్ లు అందివ్వడంతో, ర్యాలీ పింక్ ప్రవాహం లాగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ మాధవి, డాక్టర్ నాగమణి,డాక్టర్ నర్మద, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, డాక్టర్ వసుధ,డాక్టర్ సౌజన్య,జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారద బాయ్,జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్, డాక్టర్ భార్గవ్ రెడ్డి,డాక్టర్ రాజ్ కుమార్,మహిళా వైద్యులు డాక్టర్ కల్పన,డాక్టర్ అరుణ కుమారి .డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ నాగ రేఖ, డాక్టర్ రాధిక,డాక్టర్ తనూజ, డాక్టర్ గీతావాణి, డాక్టర్ సుస్మిత, డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ రజని, డాక్టర్ అనిత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ అరీఫా భాను, డాక్టర్ అనిత, డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ మానస, డాక్టర్ భారతి,డాక్టర్ అనుప్రియ,డాక్టర్ సునీత,తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా మండల కార్యవర్గ సమావేశంలో నూతన అధ్యక్షుడి ఎంపిక:

### దంతిక చంద్రమోహన్‌కు బాధ్యతలు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 03 (నంది పత్రిక):**పోరుమామిళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మండల కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పోరుమామిళ్ల మండలం కొరపాటి పల్లి పంచాయతీ ఇందిరానగర్ గ్రామ నివాసి అయినటువంటి దంతిక చంద్రమోహన్‌ను బీజేవైఎం పోరుమామిళ్ల మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దంతిక చంద్రమోహన్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన బీజేపీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి, బద్వేల్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఉట్టి శ్రీనివాసులు గారికి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కోడూరు మల్లికార్జున గారికి, జోనల్ ఇన్‌ఛార్జ్ సుబ్బరాజు గారికి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మండలంలో యువతను పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షించేలా, బీజేపీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని చంద్రమోహన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ మండల కార్యవర్గ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మున్నేల్లి గురయ్య, కాశినాయన మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పల్లంశెట్టి పందరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తమ్మిశెట్టి రమణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వంకదారి జయరాం, బీజేపీ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యా కమిటీ ఎన్నికల్లో అధికార పార్టీ జోక్యం: పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపణలు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 3 (నంది పత్రిక):**విద్యా కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ లేని చోట ఎన్నికలను వాయిదా వేయడం, లేదంటే ప్రభుత్వ అధికారులు, పోలీసుల ద్వారా ఒత్తిడి తెచ్చి రాజీ పేరుతో టీడీపీకి చెందిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకునేలా చేస్తున్నారని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆరోపించారు. పోరుమామిళ్ల మండలం ముసలిరెడ్డిపల్లి పంచాయతీలోని సిద్ధన కిచ్చాయిపల్లి (కొత్తూరు) గ్రామంలో విద్యా కమిటీ ఎన్నికలు శనివారం జరగాల్సి ఉండగా, ఉదయమే ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు డీఈఓ ప్రకటించారని, ఎంఈఓ ద్వారా ఎన్నికల వాయిదా ప్రక్రియ చేపట్టారని ఆయన తెలిపారు.గత ఏడాది కూడా ఇదే విధంగా ఎన్నికలను వాయిదా వేస్తూ చివరకు అక్కడ విద్యా కమిటీ ఎన్నిక నిర్వహించలేదని నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. బద్వేల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా ఇదే తరహాలో ఎన్నికలను వాయిదా వేయడం లేదా ఒత్తిళ్లు తీసుకొచ్చి రాజీ పేరుతో ఏకగ్రీవంగా టీడీపీకి చెందిన వారిని ఎన్నుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉన్నప్పటికీ, విద్యా కమిటీ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం లేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, స్థానిక ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా విద్యా కమిటీలను ఎన్నుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# శ్రీశైలం దేవస్థానంలోవైభవంగా స్వర్ణరథోత్సవం



**శ్రీశైలం అక్టోబర్ 03(నంది పత్రిక)** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని (03.10.2026) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

**అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.** ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.

సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దంపతులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 03 ( నంది పత్రిక )** శ్రీనివాస్ సెంటర్‌లోని సాయిబాబా గుడి సమీపంలో ఉన్న నాగుల కట్ట శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఫరూక్ , అనంతరం తన సొంత ఖర్చులతో భక్తులకు, స్థానిక ప్రజలకు స్వయంగా అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదలకు, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని, సేవాభావంతో చేసే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు . ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సమాజ హితం కోసం, పేదల ఆకలి తీర్చడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత పబ్బతి వేణు, అనుపూర్ ఈశ్వర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి పోషణ మహోత్సవం

### అంగనవాడి కేంద్రాలే చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు



**జూపాడు బంగ్లా, అక్టోబర్3: (నంది పత్రిక )** అంగన్వాడి కేంద్రాలే చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులని అంగన్వాడి టీచర్ భారతి తెలిపారు. పోతులపాడు గ్రామంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని, ప్రజాసేవలో ఆయన 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పోతులపాడు గ్రామంలో అంగన్వాడీ సెంటర్-2 లో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ - అంగన్వాడి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ మాట్లాడుతూ గర్భంలో బిడ్డ పడిన నాటి నుంచి ఐదేళ్లు వయసు వచ్చేవరకు తల్లులు చిన్నారుల గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, గింజ ధాన్యాలు, మిల్లెట్స్, పాలకూర, గోంగూర వంటి ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు, సజ్జలు, జొన్నలు, పెసలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని... వీటిని వాడడం ద్వారా షుగర్, బీపీ రాదని తెలిపారు.అంగన్వాడీ టీచర్ హేమలత, భారతి మాట్లాడుతూగర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరు నెలల తర్వాత చిన్నారులకు తల్లిపాలతో పాటు సంపూర్ణ పౌష్టికాహారం కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. మన అంగన్వాడి.. మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం... మన అందరి బాధ్యత అనే సందేశం ప్రతి కుటుంబం అంగన్వాడి కేంద్రాల సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గర్భవతుల కుటుంబ సభ్యులు, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తా : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి




**నంది పత్రిక ఆత్మకూరు** శ్రీశైలం నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే .బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవలే ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో శిక్షణ తీసుకొని గోవా లో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని మొదటి స్థానం లో విజేతగా నిలవడం జరిగింది.అలాగే బంగారు మెడల్ సాధించడం జరిగింది. మంచి ప్రతిభ చూపించి నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చిన క్రీడాకారులను అభినందించారు. స్టేడియం లో క్రీడాకారులకు తనవంతు సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.స్టేడియం లో క్రీడాకారులకు శిక్షకులచే మెలకువలు నేర్పి మంచి ఫలితాలు సాధించేలా చేస్తున్నా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్తాయి లో పాల్గొనేలా అందరూ కష్టపడాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్, ఖోఖో కోచ్ మహేబూబ్,కబడ్డీ శిక్షకులు సతీష్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## ఫ్లైదుబాయ్ విమానంలో దాడి ఉగ్రవాద చర్యే:

సంచలనం సృష్టించిన ఫ్లైదుబాయ్ విమాన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళుతున్న విమానంలో భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై సహ పైలట్ (కో-పైలట్) హమామ్ అల్ హమామీ జరిపిన దాడి ఒక "ఉగ్రవాద చర్య" అని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రాసిక్యూటర్లు

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం .

**గత 9 నెలల్లో 31,361 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు.**

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత... నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించండి.**

**రోడ్డు భద్రతపై కర్నూలు పోలీసుల అవగాహన కార్యక్రమాలు .**

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం రోడ్డు భద్రతపై కర్నూలు పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.2026 జనవరి 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.

**గత 9 నెలల్లో నమోదైన కేసుల వివరాలు :**

ఓవర్ స్పీడ్ -- 6,584 - హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ -- 4,232

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ -- 1,477 - డ్రంకెన్ డ్రైవింగ్ -- 6,720

ఓపెన్ డ్రింకింగ్ -- 11,802 - మైనర్ డ్రైవింగ్ - 83 - ట్రిపుల్ డ్రైవింగ్ - 463

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.



## వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా ప్రభాస్ కాలేజీలో వాలీబాల్ పోటీలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 3:** వన్యప్రాణుల 72వ వారోత్సవాలను పురస్కరించుకొని డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పించే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభాత్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో వాలీబాల్ పోటీలను శనివారం నాడు నిర్వహించారు. వాలీబాల్ పోటీలలో ఎన్ ఆర్ కుంట చెంచుగూడెం, జాగ్వార్ బేస్ క్యాంప్, కోబ్రా బేస్ క్యాంప్ ,నారాయణపురం, లింగాపురం ,సింగవరం గ్రామాలకు చెందిన పది జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ టోర్నమెంట్ ఫలితాలలో ఈర్నపాడు గ్రామం వర్సెస్ నారాయణపురం గ్రామానికి పోటీ జరిగింది. ఈ వాలీబాల్ పోటీలలో ఈర్ణపాడు గ్రామం జట్టు విజేతగా నిలిచింది. రన్నరపుగా నారాయణపురం గ్రామం జట్టు నిలిచింది. వాలీబాల్ పోటీలను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా, పారేసర్లు నాగరాజు, కాశీం నాయక్ , జిల్లా మీడియా ఫెడరేషన్ అధ్యక్షులు నాగవర్ధన్ రెడ్డి కళాశాల సిబ్బంది తిలకించారు.వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలల్లోనూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాత్ కళాశాల చైర్మన్ సత్యనారాయణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





## టీడీపీ కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.



**బేతంచెర్ల అక్టోబర్ 3 ( నందిపత్రిక ).** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని, ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. టీడీపీ కూటమి రెండున్నరేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. శనివారం బేతంచెర్లలో పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 1,2,5,6,7,8,18,19 మరియు 13, 14,15,16,17, 20 వార్డుల ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులను బుగ్గన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించేలా, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో,బేతంచెర్ల అభివృద్ధికి చేపట్టిన పలు పనులను,రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అడ్డుకుంటోందని ఆరోపించారు. గోరుకల్లు వాటర్‌గ్రిడ్ పథకానికి రూ.351 కోట్లు కేటాయించా మని, అమృత్ 2.0 పథకం కింద 44 కోట్లరూపాయలతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసినా, కూటమి ప్రభుత్వం దానిని రద్దు చేసిందన్నారు.మళ్లీ కొత్త టెండర్ల పేరుతో, ప్రజాధనం వృథా చేస్తున్నారని విమర్శించారు.ఎంజేపీ హైస్కూల్, కాలేజీ భవనాలు పూర్తయినా కూడా,అవసరమైన సౌకర్యాలు కల్పించలేదని, ఐటీఐ, ఎంఎస్‌ఎంఈ భవనాలను ప్రారంభించ లేదని అన్నారు. పాలిటెక్నిక్ భవన టెండర్‌ను కూడా రద్దు చేశారని విమర్శించారు.శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానం అభివృద్ధి, పాలుట్ల రంగస్వామి ఆలయము రహదారి పనులపై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహి స్తోందన్నారు.వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,విద్య,వైద్యం, ఉపాధి రంగాల్లో జరిగిన అభివృద్ధిని,ప్రతి వైఎస్ఆర్సిపి నాయకుడు కార్యకర్త ప్రతి ఇంటి దగ్గరకు వెళ్లి వివరించాలని సూచించారు.టీడీపీ కూటమి వైఫల్యాలను ప్రజలకు వివరించి, స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు.వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వివరించాలని కార్యకర్తలకు సూచించారు. టీడీపీ కూటమి వైఫల్యాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని అన్నారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద సమయంలో అండగా ఉండేందుకు రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారని మాజీ మంత్రి బుగ్గన తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలం రెడ్డి, మండల సీనియర్ వైసిపి నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, శ్రీ మద్దిలేటి స్వామి చైర్మన్లు బీరువలి నాగేశ్వరరెడ్డి, సిహెచ్ లక్ష్మిరెడ్డి, బి. సీతారామ చంద్రుడు,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రుద్రవరం నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ అక్రమ డైవర్షన్‌పై కఠిన చర్యలు

### ప్రజలకు నీటి సరఫరాకు అంతరాయం కలిగిస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే కోట్ల



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 3** డోన్ మండలంలోని ఇంద్రంపల్లె గ్రామంలో హంద్రీనీవా ద్వారా ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి పైపులైన్‌ను కొందరు అక్రమంగా పొలాలకు మళ్లించిన విషయం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి దృష్టికి వచ్చింది. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి పైపులైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజలకు సరఫరా కావాల్సిన నీటిని అక్రమంగా ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగించేలా పైపులైన్‌ను డైవర్ట్ చేసిన వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందాల్సిన తాగునీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా ఇతర అవసరాలకు మళ్లించేందుకు అనుమతించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పైపులైన్లపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఇంద్రంపల్లె గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజల అవసరాలకు సంబంధించిన తాగునీటి వనరులను అక్రమంగా వినియోగిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.



## మరోసారి బీసీలను మోసం చేసిన చంద్రబాబు

## గాడి అరుణ్ కుమార్ బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జి

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే, కేంద్రాన్ని ఒప్పించి 9వ షెడ్యూల్లో పెట్టించి, ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేసుండాలి. బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి..బహుజన్ సమాజ్ పార్టీ, డిమాండ్‌ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలని, నిత్యం 'టీడీపీ అంటే బీసీల పార్టీ – బీసీలు అంటే టీడీపీ' అని చెబుతూ ఉంటారు కదా! మరి ఆ మేరకు బీసీల మీద ప్రేమే ఉంటే, ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ వారి ప్రభుత్వమే ఉంది కదా! మరి చంద్రబాబు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఒప్పించి, తాను 9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు, 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టించి అమలు చేసుండాలి కదా? 2024 ఎన్నికల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న హామీని అమలు చేస్తున్నామని 18.8.2026న సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇదే సందర్భంలో చంద్రబాబు మాట్లాడుతూ, ఈ 34 శాతంపై ఎవరైనా కోర్టుకు వెళితే బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. మరి దీనిని బట్టి ఈ 34 శాతం రిజర్వేషన్లు చట్ట పరిధిలో నిలబడవనే విషయం చంద్రబాబు కి ముందే తెలుసనేది సుస్పష్టమౌతుంది. అంటే దీని అర్థం 34 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకించేవారు వెంటనే కోర్టుకు వెళ్లాలనే తరహాలో ఆనాడు చంద్రబాబు చెప్పడం జరిగింది. ఇప్పుడు చంద్రబాబు కోరుకున్న విధంగానే న్యాయవాది తాండవ యోగేష్ 34 శాతం అమలు చేస్తే 50 శాతం పరిధి దాటుతుందని కోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీఓలు చెల్లవని కొట్టివేసింది. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై 19.8.2026 బుధవారం ప్రభుత్వం హైకోర్టులో నివేదిక అందజేయగా, హైకోర్టు ఎన్నికల రిజర్వేషన్లు 50 శాతానికి దాటకుండా ప్రభుత్వానికి సలహా ఇవ్వండి అంటూ రాష్ట్ర అడ్వకేట్ జనరలు సూచించడం జరిగింది. అయినా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 20.8.2026 గురువారం జీఓలు 1065, 105 ద్వారా ఆదేశాలు ఇవ్వడం చూస్తే, బీసీలను పక్కాగా మోసం, దగా చేయడానికే కదా! నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి 2013 జూలైలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్తో సర్పంచ్ ఎన్నికలు జరిపారు. వీరి ఐదు సంవత్సరాల పదవీకాలం 2018 జూలైలో ముగిసింది. 2018లో సీఎంగా ఉన్న చంద్రబాబు 9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం, 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలి. కానీ, ఆ మేరకు 50 శాతం అమలు చేయాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే అప్పటి వరకు అమలవుతున్న 34 శాతంపై కోర్టుకు వెళ్లారని ఎన్నికలు జరపలేదు.ఆ తరువాత అధికారం మారి సీఎంగా ఉన్న వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి , కోర్టు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని ఎన్నికలు జరపడంతో దాదాపు 16,500 పదవులను బీసీలు కోల్పోవడం జరిగింది. ఆ సందర్భంలో కోర్టుకు వెళ్లిన బిర్రు ప్రతాప్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి తో దిగిన ఫోటోను ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికల్లో వేసి, జగనే కోర్టుకు పంపారని రాశారు. జగన్ తో ఫోటో దిగిన అదే బిర్రు ప్రతాప్ రెడ్డి, చంద్రబాబు తో దిగిన ఫోటోను సాక్షి పత్రికలో వేసి, చంద్రబాబే కోర్టుకు పంపారని రాశారు. నిజానికి చంద్రబాబు 2018 జూలైలోనే 2014 ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేసి ఉంటే, ఇంతటి తీరని అన్యాయం బీసీలకు జరిగి ఉండేది కాదు. కోర్టు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడానికి ప్రధాన కారణం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనేది సారాంశం. మరి ఇది తెలిసి కూడా చంద్రబాబు 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం అమలు చేస్తామని పొందుపరిచారు. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు 34 శాతం అమలు చేస్తే 50 శాతం దాటుతుంది. కనుక 34 శాతం అమలు చేసినా, 50 శాతం అమలు చేసినా 50 శాతం దాటుతుంది. కనుక తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఆ రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ని ఒప్పించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టించి అమలు చేసిన విధంగా, చంద్రబాబు కూడా ఆ విధంగానే చేయాలి.కానీ ప్రధానమంత్రి మోడీ ఆ విధంగా ఒప్పుకోకుంటే, మీకు ఉన్న 16 మంది ఎంపీలతోనే మోడీ ప్రభుత్వం ప్రస్తుతం నడుస్తోంది. కనుక బీసీల కోసం 16 మంది ఎంపీల మద్దతునుఉపసంహరించుకుంటానంటే, మోడీ ఒప్పుకొని 9వ షెడ్యూల్లో పెట్టే అవకాశం ఉంది. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేని వెసులుబాటు కేవలం చంద్రబాబు కి మాత్రమే ఉంది. కనుక చంద్రబాబు గారికి నిజంగానే బీసీల మీద ప్రేమ ఉంటే, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టించి స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోంది.



## సోమనాథ్ స్వాభిమాన్ యాత్ర ప్రారంభం.

### ప్రారంభించిన శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం ఉపకమిషనర్ ఉ ఈఓ - చైర్మన్.



**బేతంచెర్ల అక్టోబర్ (3 ( నందిపత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము దేవాదాయ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సోమ నాథ్ స్వాభిమాన్ యాత్రలో భాగంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం పరిదిగిలో గల శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం దగ్గర నుండి 56 మంది భక్తులతో, సోమనాథ్ స్వాభిమాన్ యాత్ర ప్రారంభ మయ్యింది.ఈ స్వాభిమాన్ యాత్ర శనివారం నాడు,ఉప కమీషనర్ ఉ శ్రీ మద్దులేటీ లక్షి నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు ఆధ్వర్యంలో, శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఉన్నం ఎల్ల నాగయ్యులు కలిసి, ఈ యాత్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి సభ్యుడు మహేష్ కుమార్, దేవస్థానం అర్చక స్వాములు ఆలయ సిబ్బంది భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా ఎన్.డి.ఏ కూటమి సమన్వయ కమిటీ సమావేశం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అధ్యక్షతన కూటమి (తెలుగు దేశంపార్టీ, జనసేన, బి.జే.పి) పార్టీల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశమునకు జోన్ 5 కోఆర్డినేటర్ పెళ్ళకూరు శ్రీనివాస రెడ్డి ముఖ్యులుగా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా సమావేశమునకు హాజరైన నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల వ్యూహం, క్షేత్రస్థాయి కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమి నూటికి నూరు శాతం విజయం సాధించేలా సమష్టి కార్యాచరణ రూపొందించుకొని, క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేసి, ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు పేర్కొన్నారు సమావేశమునకు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, శాసనసభ్యులు కె.ఇ.శ్యాం బాబు (పత్తికొండ), నియోజకవర్గం ఇంచార్జ్లు కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాఘవేంద్ర రెడ్డి (మంత్రాలయం), వైకుంటం జ్యోతి (ఆలూరు), కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం టిడిపి పరిశీలకులు ఉమర్ ముక్తార్ (కర్నూలు), దలవాయి పోలన్న (పత్తికొండ), వెంకట నార్యాణ (కోడుమూరు), మునిశేఖర్ రెడ్డి (ఎమ్మిగనూరు), కె.సి.హరి (మంత్రాలయం), ఎం.కేశవ రెడ్డి (ఆదోని), తలారి ఆది నారాయణ (ఆలూరు), జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు యాదవ్, బిజేపి జిల్లా పార్టీ అధ్యక్షులు రామక్రిష్ణ, రష్ట్ర బిల్డింగ్ కమిటీ సభ్యులు విట్టా రమేశ్, జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు సురేశ్, నియోజకవర్గం ఇంచార్జ్లు హర్షద్ (కర్నూలు), శేఖర్ (పత్తికొండ), ఆకెపోగు రాంబాబు (కోడుమూరు) లక్ష్మన్న (మంత్రాలయం), రేఖా జవాజి గౌద్ (ఎమ్మిగనూరు), మల్లప్ప (ఆదోని), వెంకప్ప (ఆలూరు) పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై ముందస్తు గుర్తింపే కీలకం

### పింక్ మారథాన్ ద్వారా ఆరోగ్య చైతన్యానికి పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 03(నంది పత్రిక):–** రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చైతన్యం తీసుకురావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు శనివారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నుంచి టెక్కె మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించిన పింక్ మారథాన్ ర్యాలీని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి కలెక్టర్ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పింక్ మారథాన్‌లో మహిళా, పురుష వైద్యులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పింక్ క్యాప్‌లు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌పై పోరాటానికి తమ సంఘీభావాన్ని చాటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణ, సామాజిక బాధ్యత, ఐక్యతకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. పింక్ మారథాన్‌ను నిర్వహించిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా హాజరైన నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు: ఎంపీ బైరెడ్డి శబరి**

నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. మహిళల్లో కనిపించే ముఖ్యమైన క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ఒకటని, దీనిపై ప్రతి మహిళకు అవగాహన ఉండటం అత్యంత అవసరమన్నారు. కుటుంబ బాధ్యతలు, ఇంటి పనుల్లో నిమగ్నమై చాలామంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. రొమ్ము భాగంలో గడ్డలు, అసాధారణ నొప్పి, చర్మంలో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి గడ్డ క్యాన్సర్‌ను సూచించదని, అనవసర భయాలకు లోనుకాకుండా వైద్యుల సలహా తీసుకుని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మహిళలు క్రమం తప్పకుండా స్వీయ పరిశీలన చేసుకోవడంతో పాటు, వైద్యుల సూచన మేరకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ కోరారు. భయం, బిడియంతో ఆరోగ్య సమస్యలను దాచిపెట్టకుండా కుటుంబ సభ్యులతో చర్చించి, అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధిని ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంలో భాగంగా మామోగ్రఫీ, సోనోమామోగ్రఫీ వంటి పరీక్షలకు రాయితీలు అందుబాటులో ఉన్నాయని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ బైరెడ్డి శబరి కోరారు.



# జిల్లా ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు భాగస్వాములు కావాలి






**రైతుల ఆదాయం పెంచే మౌలిక వసతులు, ఎంఎస్ఎంఈలు, పీఎంఎఫ్ఎంఈ యూనిట్లకు రుణ సహకారం అందించాలి**

**అగ్రి ఇన్‌ఫ్రా, సోలార్, విద్య, హౌసింగ్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి**

**పశుపోషకులు, చిరు వ్యాపారులకు అవసరమైన రుణ సహకారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, అక్టోబరు 03(నంది పత్రిక):–** జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ను పెంచడంతో పాటు సమగ్ర ఆర్థికాభివృద్ధికి బ్యాంకర్లు చురుకైన భాగస్వామ్యం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జూన్ త్రైమాసికం 2026–27కు సంబంధించి డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, మైనింగ్, పర్యాటకం, సేవా రంగాల అభివృద్ధికి అవసరమైన రుణాలను సకాలంలో అందించాలని కలెక్టర్ సూచించారు. పంట రుణాల మంజూరు, రెన్యూవల్‌తో బాధ్యత పూర్తయినట్లు భావించకుండా రైతుల ఆదాయం పెరిగేలా నిల్వ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ మౌలిక వసతులకు రుణాలు అందించాలని అన్నారు. ధాన్యంలో తేమ తగ్గించేందుకు డ్రైయర్లతో కూడిన రైస్ మిల్లులు, ఉల్లి తదితర పంటల నిల్వకు కోల్డ్‌స్టోరేజీలు, గోడౌన్లు ఏర్పాటు చేసేందుకు బ్యాంకులు ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ యూనిట్లను ప్రోత్సహించాలని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద అర్హత కలిగిన యూనిట్లకు లభించే 35 శాతం వరకు సబ్సిడీని సద్వినియోగం చేసుకునేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. కొత్త ఆలోచనలతో పరిశ్రమలు, స్టార్టప్‌లు స్థాపించేందుకు ముందుకు వచ్చే ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యావంతులను ప్రోత్సహించాలని, ఆస్తుల పూచీకత్తు వంటి అంశాల కారణంగా అర్హులైన యువతకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు రుణ సహకారం అందించాలని సూచించారు. గతంలో పీఎంఈజీపీ అమలులో జిల్లా రాష్ట్రస్థాయిలో 26వ స్థానంలో ఉండగా, బ్యాంకర్ల సహకారంతో 54 యూనిట్లకు ఆర్థిక సహాయం అందించి రాష్ట్రస్థాయి కలెక్టర్ల సమావేశంలో ప్రథమ స్థానం సాధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న యూనిట్ల ద్వారా స్థానికంగా ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలు పెరుగుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పశుపోషకులకు పశుదాణా కొనుగోలు, పశుపోషణకు రుణాలు అందించి పాల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫామ్ పాండ్లలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్‌టాప్ సోలార్ వినియోగాన్ని విస్తృతం చేయాలని, బ్యాంకులు తమ కార్యాలయాల్లోనూ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా నుంచి 68 రకాల ఉత్పత్తులు 86 విదేశాలకు ఎగుమతి అవుతున్న నేపథ్యంలో స్థానిక పరిశ్రమలు, ఆళ్లగడ్డ రాతి శిల్పాలు, సహజ ఉత్పత్తులు, అరటి నార, వెదురు ఆధారిత ఉత్పత్తులకు ఆర్థిక, మార్కెటింగ్ సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యర్థ పదార్థాలను విలువైన ఉత్పత్తులుగా మార్చే సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

అగ్రి ఇన్‌ఫ్రా, సోలార్ ఎనర్జీ, విద్య, హౌసింగ్ అనే నాలుగు కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లు, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రుణ దరఖాస్తుల పరిష్కారంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సకాలంలో మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సైబర్ మోసాలు, ఆర్థిక అక్షరాస్యతపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించాలని, మిగిలిన ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్‌డీఓ రామకృష్ణ, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ డి. అనిల్ కుమార్, నాబార్డ్ డీడీఎం కార్తీక్, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో కలిసి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు విజిలెన్స్ అవగాహన ప్రచారంలో భాగంగా కలెక్టర్ సమక్షంలో అధికారులు, బ్యాంకర్లు అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.

# సీఎం, డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు...!







**అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి**

**అధికారులకు సూచనలిచ్చిన మంత్రులు నారాయణ, ఎస్. సవిత, బీసీ జనార్దన్ రెడ్డి**

**ప్రొద్దుటూరు బ్యూరో చీఫ్, అక్టోబర్ 3 నంది పత్రిక:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ ఈ నెల 5న ప్రొద్దుటూరు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని వారు తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నారాయణ, ఎస్. సవిత, బీసీ జనార్దన్ రెడ్డిలు.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లతోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీఎం కార్యక్రమ సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, భూపేష్ రెడ్డి, జేసీ డా. నిధీమీనా, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి క్షుణ్ణంగా వివరించారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేసినట్లు, ఒకేసారి రెండు హెలికాప్టర్లు దిగే విధంగా రెండు హెలీప్యాడ్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలీప్యాడ్ పరిసరాల్లో భద్రత, రాకపోకలు తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యమంత్రి ప్రొద్దుటూరు పట్టణంలోని జమ్మలమడుగు రోడ్డులో జల జీవన్ మిషన్‌కు సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా రూ. 30 వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను కూడా కలెక్టర్ వివరించారు. అమృత్ నగర్ వద్ద హెలీప్యాడ్, అదే రోడ్డులో సర్కిల్ వద్ద రాష్ట్ర వ్యాప్తంగా రూ. 30 వేళా కోట్లతో చేపట్టే "జల జీవన్ మిషన్" పనుల ఫైలన్, శిలాఫలకం నిర్మాణం ను, ప్రొద్దుటూరు బైపాస్-–జమ్మలమడుగు మార్గంలో ఏర్పాటు చేస్తున్న ప్రజావేదిక సభా ప్రాంగణం తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. సభా ప్రాంగణంలో గ్యాలరీలు, భద్రత, నాయకుల లైన్‌అప్, బారికేడ్లు, వాహనాల రాకపోకలు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రులు సూచించారు. ముఖ్యమంత్రి నిర్వహించనున్న పార్టీ శ్రేణుల సమావేశానికి సంబంధించి కూడా భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస విశ్వనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బీ, ఏపీఎస్‌పీడీసీఎల్, పీఆర్, పోలీస్ శాఖల అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కూటమి ప్రభుత్వం

**నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీలు అమలు చేయాలి: ఏఐవైఎఫ్**

**కర్నూలు సిటీ నందిపత్రిక** నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జీ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం. యుగంధర్ డిమాండ్ చేశారు. కర్నూలులోని సీఆర్ భవన్‌లో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సంతోష్ కుమార్ యుగంధర్ లు మాట్లాడుతూ , రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటినీ గుర్తించి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు వయోపరిమితి సమస్యను పరిష్కరించి, ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, పరిశ్రమలు మరియు ప్రైవేట్ రంగంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్, మెగా డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని వారు విమర్శించారు. విద్య, ఉపాధి రంగాలకు తగిన నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి ఆందోళనలు చేపడతామని ఏఐవైఎఫ్ నాయకులు హెచ్చరించారు. యువత హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు మహాసభల ప్రారంభ సూచికగా ఏఐవైఎఫ్ అరుణ పతాకాన్ని మాజీ జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, ఈ మహాసభల్లో మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సి మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి, నాగరాజు, జిల్లా ఆఫీస్ బేరర్స్ రమేష్, అనమేస్, బిసన్న, రాజీవ్, రాజు, జిల్లా నాయకులు నాగరాజు, రాజు, జాఫర్ పటేల్, చంటి, శ్రీకాంత్, అఖిల్, కలాకర్, సురేషు, పెద్దయ్య, సిద్దు, అంజిత్ గౌడ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**బిఎస్పి బద్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు చందులూరి బ్రహ్మయ్య**



**పోరుమామిళ్ల అక్టోబర్ 3 (నంది పత్రిక ):**కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు చెందులూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 2012లో బీసీలకు స్థానిక సంస్థల లో 50% రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు ఆ హామీలు పూర్తిగా మరిచారన్నారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి,రాష్ట్రంలో తన ప్రభుత్వం ఉన్నా కూడా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. 2024 ఎన్నికల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు అమలు చేస్తామన్న హామీని అమలు చేస్తున్నామని 2026న ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇదే సందర్భంలో ఆయన మాట్లాడుతూ 34% పై ఎవరైనా కోర్టుకు వెళితే బీసీ ద్రోహులుగా మిగిలిపోతారు అన్నారు. దీనిని బట్టి 34% ఈ రిజర్వేషన్లు చట్టపరిధిలో నిలబడవనే విషయం చంద్రబాబుకి ముందే తెలుసునని స్పష్టమవుతుంది. హైకోర్టు బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చల్లవని కొట్టివేసిందన్నారు. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై 2026 ఆగస్టు 19న బుధవారం ప్రభుత్వం హైకోర్టులో నివేదిక అందజేయగా హైకోర్టు ఎన్నికల రిజర్వేషన్లు 50% దాటకుండా ప్రభుత్వానికి సలహా ఇవ్వండి అంటూ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ కు సూచించడం జరిగిందన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్లు వర్తింప చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 20 2026న జీవో 1 0 6 5,1 0 5 ద్వారా ఆదేశాలు ఇవ్వడం చూస్తే బీసీలను పక్కాగా మోసం దగా చేయడానికి అన్నారు. 2018 లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు 2012 జూలై న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం 2014 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలి. కానీ అమలు చేయాల్సి వస్తుందని దురుద్దేశంతో అప్పటివరకు అమలవుతున్న 34% పై కోర్టుకు వెళ్లారని ఎన్నికలు జరపలేదన్నారు. తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందని ఎన్నికలు జరపడంతో దాదాపు 16,500 మందిక బీసీలు పదవులు కోల్పోవడం జరిగిందన్నారు కోర్టు 34 శాతం నుండి 24% వరకు తగ్గించడానికి ప్రధాన కారణం 50% దాటకూడదని ఇది తెలిసి కూడా 2024 మేనిఫెస్టోలో 34 శాతం అమలు చేస్తామని చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి మోడీని ఒప్పించి చంద్రబాబుకు బీసీల మీద ప్రేమ ఉంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టించి స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు.

# 34% బీసీ రిజర్వేషన్లతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

**హైకోర్టు తీర్పును గౌరవిస్తూ, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం.**

**బీసీలకు రాజ్యాధికారం దక్కాలి, వారి తలరాతలు మారాలి, సామాజికంగా ఎదగాలి.... ఇదే తెలుగుదేశం పార్టీ సంకల్పం**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఉదయం తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం ఇంచార్జీలు కె.మీనాక్షి నాయుడు (ఆదోని), రాఘవేంద్ర రెడ్డి (మంత్రాలయం), వైకుంటం జ్యోతి (ఆలూరు) విలేఖరుల సమావేశంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అంశం, హైకోర్టు తీర్పు, వైసీపీ నేతల కుట్రలపై వారు స్పందించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు సామాజిక సమతుల్యత, ప్రాతినిధ్యం కల్పించాలనే మంచి ఉద్దేశంతో 34 శాతం రిజర్వేషన్లను తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కేటాయించింది. వైసీపీ హయాంలో 34% రిజర్వేషన్లను కోర్టు కొట్టివేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లకుండా బీసీ లకు జగన్మోహన్ రెడ్డి చారిత్రక ద్రోహం చేశారు. స్థానిక సంస్థల్లో 34% శాతం రిజర్వేషన్లు కల్పిస్తే బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందనే కుట్రతో వైసీపీ నేతలు కోర్టుల్లో పిటిషన్లు వేసి అడ్డుకున్నారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో 34% శాతం రిజర్వేషన్ ఇవ్వకపోవడం వల్ల 16,800 మంది బీసీలు పదవులను కోల్పోయారు. 5 ఏళ్ల పాలనలో బీసీలపై మానసిక, భౌతిక దాడులు, వేధింపులకు మాత్రమే వైసీపీ ప్రభుత్వం పరిమితం అయింది. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కళా వెంకట్రావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు వంటి బీసీ నేతలను వైసీపీ ప్రభుత్వం హింసించింది. బీసీలు బోడె రామచంద్ర యాదవ్, నందం సుబ్బయ్య, అమర్నాథ్ గౌడ్ వంటి వారు వైసీపీ ప్రభుత్వ హయాంలో బాధితులుగా నిలిచారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత, సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. బీసీ ల డిఎన్ఏ తెలుగుదేశం పార్టీతోనే ఉంది. బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం, న్యాయపరంగా ఉన్న ప్రతీ అవకాశాన్ని ఉపయోగించుకొని బీసీలకు న్యాయం చేస్తాం. 34% బీసీ రిజర్వేషన్లపై వైసీపీ నేతలు చేస్తున్న కుట్రలను ప్రజలు గుర్తించాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ దరూర్ జేమ్స్ , రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ కురువ రామక్రిష్ణ, బి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణుడు పాల్గొన్నారు.

# ఖాసీం వల్లి కి...ఆచార్య దేవోభవ పురస్కారం -2026



**కాశినాయన, అక్టోబర్ 3 (నంది పత్రిక ):** వైయస్సార్ కడప జిల్లా కాశినాయన మండలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల బాలాయ పల్లె నందు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఖాసీం వల్లి "వివేకానంద ఫౌండేషన్ "వారిచే 2026 సంవత్సరానికి గాను "ఆచార్య దేవో భవ "పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ నెల నాలుగవ తారీఖున "అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా కలసపాడు మండలం లోని కస్తూర్బా బాలికల విద్యాలయం లో పురస్కార గ్రహీతలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన వివేకానంద ఫౌండేషన్ వారికి ఖాసీం వల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఖాసీం వల్లి గతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ వారిచే బెస్ట్ టీచర్ అవార్డు, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొంది ఉండడం గమనార్హం. ఈ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా. దస్తగిరి బాబు, మండల విద్యాధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల, లైబ్రరియన్ పఠాన్ అఫ్రిది, గ్రామస్థులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# కాపు బలిజ తెలగ నియోజక వర్గ వర్కింగ్ ప్రసిడెంట్ గా శ్రీ కంటి మధు.



**బేతంచెర్ల అక్టోబర్ (3 ( నందిపత్రిక ).** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాపు, బలిజ, తెలగ సామాజిక వర్గం అభివృద్ధి చెందడానికి, నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీలో డోన్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీ కంటి మధు ను శనివారం నాడు ఎన్నుకోవడం జరిగిందని శ్రీ కంటి మధు ప్రకటన ద్వారా తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# "సీనియర్స్ వల్ల జూనియర్స్ అసౌకర్యానికి గురైతే" అది ర్యాగింగ్ క్రిందుకే వస్తుంది"..

**"ర్యాగింగ్ పై సుప్రీంకోర్టు డైరెక్షన్స్ స్టేట్ గవర్నమెంట్ ఆదేశాలు చాలా కఠినంగా ఉన్నాయి**

**- సీనియర్ విద్యార్థులు జాగ్రత్త"..**

**కర్నూలు జిల్లా యస్ పి విక్రాంత్ పాటిల్ ఐపీయస్**

**కర్నూలు సిటీ నందిపత్రిక** ర్యాగింగ్ పై సుప్రీంకోర్టు , రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు కఠినంగా ఉన్నాయని ర్యాగింగ్ అంటే కేవలం భౌతికంగా ఇబ్బంది పెట్టడం మాత్రమే కాదని సీనియర్స్ వల్ల జూనియర్స్ ఎటువంటి అసౌకర్యానికి గురైన అది ర్యాగింగ్ కిందికే వస్తుందని ఇది గుర్తగాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సీనియర్ విద్యార్థులకు సూచన చేశారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ యందలి న్యూ లెక్చరర్ గ్యాలరీలో మెడిసిన్ ఫస్ట్ ఇయర్, సీనియర్ విద్యార్థులకు 'ర్యాగింగ్ పై అవగాహన" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటరాక్షన్ పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని,చట్టాలు కఠినంగా ఉన్నాయన్న విషయం మరవరాదని తెలిపారు. సమాజంలో వైద్య వృత్తికి ఎంతో గౌరవం ఉందని వైద్యులు అంటే ఆదర్శంగా వుంటారని నైతిక విలువలు నిబంధనలను పాటిస్తారని పేరు ఉందని కావున ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా వైద్యులు, పోలీసులు సమాజంలో ప్రజల కష్టాలు బాధలు తరచూ చూస్తూ ఉంటారని అలాంటి వైద్యులు తమ జూనియర్ వైద్య విద్యార్థుల ఎడల స్నేహభావంతో, సోదర భావంతో మెలగాలని ఇబ్బంది పెట్టకుండా వారికి చేయూతనివ్వాలని సూచించారు. రాష్ట్రం లో కర్నూల్ మెడికల్ కాలేజీకి ఎంతో ప్రత్యేక గుర్తింపు ఉందని అందుకే ప్రతి చిన్న విషయం బహుళ ప్రాచుర్యంలోకి వస్తుందని ఇది గుర్తెరగాలని సూచించారు. ర్యాగింగ్ విషయంలో చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పుడే యాంటీ ర్యాగింగ్ కమిటీకి, హాస్టల్ వార్డెన్ కు లేదా నేరుగా ప్రిన్సిపల్ కు విషయం తెలిపాలని అక్కడికక్కడే చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే అత్యుత్సాహంతో ఆందోళనతో జరగని వాటిని ఊహించుకొని మరియు ఎవరో చెప్పారని నేరుగా ఉన్నత స్థాయిలకు ఫిర్యాదు పేరుతో లేఖలు వ్రాయడం తగదని టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి విషయం ర్యాగింగ్ జరిగిందా లేదా జరగకున్నా ఎవరు ఫిర్యాదులు చేస్తున్నారు అన్న విషయం బయటపడిపోతుందని అలాంటి వారు కాలేజీ పేరు అంటే సొంత ఇంటి పరువును తీయడం లాంటిదని అంటూ గత సంవత్సరం రాగింగ్ పేరుతో రాసిన లేఖల గురించి వివరించారు. అలాంటివారు తమ విద్యాసంవత్సరాన్ని కోల్పోతారని అది తెలుసుకోవాలన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులను క్లోజ్ గా ఉండే వారిని "బడ్డీ సిస్టం" జంట గా ఏర్పాటు చేస్తే సహచర విద్యార్థి పై అబ్జర్వేషన్ ఉంటుందని మొదటగా స్నేహితులకే షేర్ చేసుకుంటారని తద్వారా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవచ్చు అని కాలేజీ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ శిష్ట్ర సెషన్స్ కోర్టు జడ్జి యువి. లక్ష్మి మాట్లాడుతూ ర్యాగింగ్ చట్టాలు వాటిలోని సెక్షన్స్ లు శిక్షలు గురించి వివరించారు.ఎంతో కష్టపడి జీవిత లక్ష్యంగా సాధించిన మెడికల్ సీటును విద్య పూర్తి చేసి తల్లిదండ్రులకు సమాజానికి



పేరు తేవాలని సూచించారు. అడిషనల్ డీఎంఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ మాట్లాడుతూ మెడికల్ కాలేజీకి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందని ఇక్కడ చేరిన విద్యార్థులకు అన్ని రకాలుగా అన్ని స్థాయిల్లో సహాయంగా ఉంటామని ఎటువంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తేవాలని హాస్టల్లో కూడా ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు వేరుగా బ్లాక్ ఏర్పాటు చేశామని. రాత్రి వేళల్లో కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్ లను,సీఏ ఎస్ డ్యూటీలు వేశామని వారు నిరంతరం గమనిస్తుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో

డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ రీడ్రెస్సెల్ కమీషన్ సభ్యులు ఎం నారాయణరెడ్డి, అడిషనల్ డీఎంఈ సూపర్ండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ శ్రీరాములు , ఫార్మకాలజీ విబాగాధిపతి డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, వివిధ అధిపతులు ప్రొఫెసర్లు ,అసోసియేట్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్లు సీనియర్ జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ల వల్ల జూనియర్లు అసౌకర్యానికి గురైనా అది ర్యాగింగ్ కిందే వస్తుంది.



**ర్యాగింగ్‌పై సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు కఠినంగా ఉన్నాయి.**

**సీనియర్ విద్యార్థులు జాగ్రత్తగా మెలగాలి ...**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**కర్నూలు సిటీ నందిపత్రిక** ర్యాగింగ్‌పై సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు కఠినంగా ఉన్నాయని, ర్యాగింగ్ అంటే కేవలం భౌతికంగా ఇబ్బంది పెట్టడం మాత్రమే కాదని, సీనియర్ విద్యార్థుల వల్ల జూనియర్ విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురైనా అది ర్యాగింగ్ కిందికే వస్తుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.సీనియర్ విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు.శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో మెడిసిన్ ఫస్ట్ ఇయర్, సీనియర్ విద్యార్థులకు 'ర్యాగింగ్‌పై అవగాహన' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ ఇంటరాక్షన్ పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు కఠినంగా ఉన్నాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని తెలిపారు. సమాజంలో వైద్య వృత్తికి ఎంతో గౌరవం ఉందని, వైద్యులను ప్రజలు ఆదర్శంగా చూస్తారని పేర్కొన్నారు. నైతిక విలువలు, నిబంధనలు పాటించే వైద్య వృత్తిలో ఉంటూ ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీనియర్ విద్యార్థులకు సూచించారు. వైద్యులు, పోలీసులు సమాజంలో ప్రజల కష్టాలు, బాధలను తరచూ చూస్తుంటారని, అదే విధంగా సీనియర్ వైద్య విద్యార్థులు కూడా జూనియర్ విద్యార్థులతో స్నేహభావం, సోదరభావంతో మెలిగి వారికి చేయూతనివ్వాలని సూచించారు.రాష్ట్రంలో కర్నూలు మెడికల్ కాలేజీకి ప్రత్యేక గుర్తింపు ఉందని, అందువల్ల ఇక్కడ జరిగే ప్రతి చిన్న విషయం కూడా విస్తృత ప్రచారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ర్యాగింగ్‌కు సంబంధించి చిన్న సంఘటన జరిగినా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, హాస్టల్ వార్డెన్ లేదా కాలేజీ ప్రిన్సిపల్ దృష్టికి తీసుకురావాలని, అక్కడికక్కడే తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా అనవసర ఆందోళనకు గురై, జరగని విషయాలను ఊహించుకుని లేదా ఎవరో చెప్పారని నిర్ధారణ లేకుండా ఉన్నతస్థాయిలో ఫిర్యాదులు చేయడం సరికాదని సూచించారు.టెక్నాలజీ అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఫిర్యాదు ఎవరు చేశారు, వాస్తవంగా ర్యాగింగ్ జరిగిందా లేదా అనే విషయాలు కూడా బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు.గతంలో ర్యాగింగ్ పేరుతో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోయే పరిస్థితులు ఏర్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఫస్ట్ ఇయర్ విద్యార్థుల్లో 'బడ్డీ సిస్టమ్' ఏర్పాటు చేసి, ఇద్దరు విద్యార్థులను జంటగా ఉంచడం ద్వారా ఒకరిపై మరొకరికి నిరంతర అవగాహన, పర్యవేక్షణ ఉంటుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముందుగా స్నేహితులతో పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి పరిష్కరించవచ్చని కాలేజీ యాజమాన్యానికి సూచించారు.

**అడిషనల్ సెషన్స్ కోర్టు పీపీ యు.వి. లక్ష్మి మాట్లాడుతూ...**



ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టాలు, వివిధ సెక్షన్లు, శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు. ఎంతో కష్టపడి సాధించిన మెడికల్ సీటును సద్వినియోగం చేసుకుని, విద్యను విజయవంతంగా పూర్తి చేసి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అడిషనల్ డీఎంఈ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ....

కర్నూలు మెడికల్ కాలేజీకి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ చేరిన విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఫస్ట్ ఇయర్ విద్యార్థుల కోసం హాస్టల్‌లో ప్రత్యేక బ్లాక్ ఏర్పాటు చేశామని, రాత్రి వేళల్లోనూ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి సిబ్బందికి విధులు కేటాయించి విద్యార్థుల భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ రీడ్రెస్సల్ కమిటీ సభ్యులు ఎం. నారాయణరెడ్డి, అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ శ్రీరాములు, ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 120 క్వింటాళ్ల శనగ విత్తనాల మంజూరుకు ప్రతిపాదనలు



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 03 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలో రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేసేందుకు 120 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు చేయాల్సిందిగా ఉన్నతాధి కారులకు ప్రతిపాదనలు పంపినట్లు మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శనివారం ఆమెమాట్లాడుతూ రుద్రవరం మండలంలో ముత్తలూరు మందలూరు ఆర్ నాగులవరం నక్కలదీన్నే నల్లవాగుపల్లె గ్రామాల పరిధిలో రబీలో రైతులు స్వల్పంగా శనగ పంట సాగు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు సబ్సిడీ కింద ప్రభుత్వం అందించే శనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు మండలానికి శనగ విత్తనాలు మంజూరు చేయాల్సిందిగా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని. శనగ విత్తనాల మంజూరైన వెంటనే రైతులకు అందజేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు.

## పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు సిటీ నందిపత్రిక** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.11,085 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో భాగంగా కోడుమూరు నియోజ వర్గంలోని కోడుమూరు మండలంకు 3 కోట్ల రూపాయలు విడుదల అవ్వగా గోరంట్ల గ్రామంలో 14 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల కు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది.గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు డి ఈ కర్రన్న , ఎంపీడీఓ ,కోడుమూరు టీడీపీ కన్వినర్ కృష్ణారెడ్డి, కూన్నూర్ మధు ,,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ భూమి మీ హక్కు కార్యక్రమం లో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు సిటీ నందిపత్రిక** "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులకు ప్రాధాన్యతనిస్తూ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటో ముద్రించడంపై విమర్శలు వెల్లువెత్తాయని, భూముల విషయంలో రైతుల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు నెలకొన్నాయని అన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తూ భూ హక్కులకు ప్రభుత్వపరమైన భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, తప్పులు లేకుండా వివరాల నమోదు, రైతుల ఆస్తి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు."రైతు భూమి కేవలం ఆస్తి కాదు.. అతని కుటుంబానికి జీవనాధారం. ఆ భూమిపై రైతుకు పూర్తి హక్కు, భద్రత ఉండేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది" అని ఎమ్మెల్యే అన్నారు.రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు తమ భూమిపై హక్కులకు మరింత భరోసా కలుగుతుందని, భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. పాస్ పుస్తకాల్లోని క్యూ ఆర్ కోడ్ ద్వారా భూమి, పట్టాదారు వివరాలను పరిశీలించే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.రైతుల భూ హక్కులను కాపాడటం, భూ వివాదాలకు పరిష్కారం చూపడం, రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కోడుమూరు ఎంపీడీఓ , రెవిన్యూ అధికారులు, వి ఆర్ ఓ కోడుమూరు టీడీపీ మండల కన్వినర్ కృష్ణారెడ్డి , నాయకులు బాలకృష్ణ,కూన్నూర్ మధు, శీను, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించండి

**ఏపీ రైతు సంఘం నాయకులు జగన్నాథం**





**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈ సందర్భంగాఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కరువు కాటేస్తున్న కూడా ప్రభుత్వం కరువు జాబితాలో మాత్రం 12 మండలాలకు చోటు లేదు జిల్లాలోని అన్ని మండలాల్లో లోటు వర్షపాతంతో అల్లాడుతుండగా 15 మండలాలనే కరువు మండలాలుగా ప్రభుత్వం పరిమితం చేయడంపై రైతాంగం ఆగ్రహం గా ఉన్నారని పంటలు ఎండిపోతూ పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల ఊబిలో కూరుకుపోతున్న తరుణంలో కరువు హోదా దక్కని మండలాల రైతులకు ప్రభుత్వం సహాయం అందేలా చూడవలసిన స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు అశ్రద్ధ వల్ల కరువు ఉన్న కూడా కరువు మండలాల జాబితాలో లేకపోవడం చాలా బాధాకరమని అలాగేఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వ్యవసాయం లేని కర్నూల్ అర్బన్ కరువు మండలంగా ప్రకటించడమే అధికారులు ఎంత శాస్త్రీయంగా బాధ్యత రహితంగా ఇంత గుడ్డిగా అధికారులు ఉన్నారు అని ప్రజలు ముక్కున వేలు వేసుకునే పరిస్థితి ఏర్పడింది అన్ని మండలాల్లోని కరువు ను పరిశీలించి కరువు జాబితాలో ఉంచాలిఅని గ్రామాలను యూనిట్ గా తీసుకొని కరువు నిర్ధారించాలి కనుక ప్రభుత్వం మళ్లీ పునరాలోచించి క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని లేకపోతే ఆ మండల రైతులందరూ తోడుకొని కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు**



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని మండలాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. వర్షాలు సకాలంలో కురవకపోవడం, సాగునీటి కొరత, పంటలు ఎండిపోవడం, పెట్టుబడులు తిరిగి రాకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.కరువు పరిస్థితులపై అధికారులు సమగ్రంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, పంట నష్టం మరియు రైతుల ఇబ్బందులను అంచనా వేయాలని ఆయన కోరారు. కర్నూలు జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, అర్హులైన రైతులకు తక్షణమే కరువు సహాయం, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు.అలాగే తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పశువులకు అవసరమైన మేత మరియు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు హెచ్చరించారు.

## ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు





**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3 నంది పత్రిక** తొమ్మిదవ జాతీయ పోషణ మాసం మరియు అంగన్వాడి ఉత్సవాలు భాగంగా శనివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్ల ఒకటి రెండు మూడు నాలుగు నరసరావుపేట కాలనీ పాలసాగరం నాగిరెడ్డిపల్లె అంగన్వాడి కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ దస్తగిరమ్మ సమావేశాలు ఏర్పాటు చేసి తల్లులకు పోషకాహారం గర్భవతులు బాలింతలు ఆరు నెలల నుండి ఆరు సంవత్సరముల పిల్లలకు సమతుల ఆహారం అనగా వారి ఆహారంలో కార్బోహైడ్రేట్లు ప్రోటీన్స్ విటమిన్ లు మినరల్స్ క్యాల్షియం మరియు ఐరన్ అన్ని సమపాలలో తీసుకోవాలని పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని అంగన్వాడీ ద్వారా అందే సేవలను వినియోగించుకోవాలని పిల్లలకు ప్రతినెల బరువులు మరియు ఎత్తులు తీయించుకోవాలని అలాగే తల్లులకు పౌష్టికాహార ఎగ్జిబిషన్ పెట్టి తల్లులకు అవగాహన కల్పించారు.అనంతరం తల్లులందరినీ సన్మానించారు.ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు తిరుపతమ్మ నాగేంద్రమ్మ సాలమ్మ విజయమ్మ మాధవి సుజాత తల్లులు పాల్గొన్నారు

## రేవంత్ కుటుంబ వ్యాపారాలపై విచారణ జరపాలి: బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేళ్లలో సీఎం కుటుంబానికి సంబంధించిన వ్యాపారాలు అమాంతం విస్తరించాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ముఖ్యమంత్రి కుటుంబంతో సంబంధం ఉన్న మెడికవర్ హాస్పిటల్స్, మ్యాక్స్ బీఎన్ ఫార్మా, మైండ్ వాల్ కన్‌స్ట్రక్షన్స్, శోదా కన్‌స్ట్రక్షన్స్, స్వచ్ బయో, టెసరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి సంస్థలు వేగంగా అభివృద్ధి చెందాయని క్రిశాంక్ ఆరోపించారు. ఈ కంపెనీలు భారీ అవకతవకలకు పాల్పడుతున్నాయని, దీనికి సంబంధించిన పత్రాలను ఈడీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాని కార్యాలయం, రాష్ట్రపతి కార్యాలయాలతో పాటు ప్రతిపక్ష నేతలకూ అందజేస్తానని తెలిపారు.

## రూ.3.25 లక్షల కోట్ల డీల్.. 114 రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలుకు రంగం సిద్ధం

భారత వాయుసేనను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక అడుగులు వేస్తోంది. సుమారు రూ.3.25 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 114 బహుళ ప్రయోజన యుద్ధ విమానాల (వీ=ఖీూ) కొనుగోలుకు సంబంధించిన మెగా ఒప్పందాన్ని ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఖరారు చేసే అవకాశం ఉందని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ వెల్లడించారు. ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే, ఇది దేశ రక్షణ రంగ చరిత్రలోనే అతిపెద్ద కొనుగోలు ఒప్పందంగా నిలుస్తుంది. ఫ్రాన్స్‌తో ప్రభుత్వాల మధ్య ఒప్పందం (+2+) ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా ఈ డీల్‌ను ఖరారు చేయనున్నారు. ఈ ఒప్పందం పూర్తయితే, ఇప్పటికే భారత వాయుసేన (×ూఖీ) వద్ద ఉన్న 36 రఫేల్, నౌకాదళం కోసం ఆర్డర్ చేసిన 26 రఫేల్-ఎం జెట్‌లతో కలిపి మొత్తం రఫేల్ విమానాల సంఖ్య 176కి చేరుతుంది. ప్రస్తుతం ఈ భారీ ఒప్పందానికి సంబంధించి ధరల వివరాలు, ఇతర కీలక అంశాలపై చర్చలు జరుగుతున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ తెలిపారు.

## కెప్టెన్ స్మిత్ ఆరోగ్యంపై గుడ్‌న్యూస్.. చికిత్సకు బాగా స్పందిస్తున్న పైలట్

ఫ్లైదుబాయ్ విమానంలో ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు సాహసం చేసిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ వేగంగా కోలుకుంటున్నారు. చికిత్సకు ఆయన బాగా స్పందిస్తున్నారని యూఏఈలోని భారత రాయబార కార్యాలయం శనివారం తెలిపింది.స్మిత్‌కు ప్రస్తుతం మెరుగైన వైద్యం అందుతోంది. ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక అధికారులతో భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోంది. స్మిత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఆయనకు అత్యుత్తమ వైద్యం అందిస్తున్న యూఏఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానంలో బుధవారం మరో పైలట్ స్మిత్‌పై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో విమానం ఒక్కసారిగా కిందకు దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడినప్పటికీ స్మిత్ ధైర్యంగా ఎదుర్కొన్నారు. కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు లోపలికి వెళ్లి దాడిచేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి.

**200 రోజుల పని కనీస వేతనం**

**600 రూపాయలు ఇవ్వాలి.**

**యుద్ధ ప్రాతిపదికన కరువు**

**సహాయక చర్యలు చేపట్టాలి.**

**బి కె యం యు జిల్లా అధ్యక్షులు బి. కృష్ణ**




**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోడుమూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ విగ్రహానికి వ్యవసాయ కూలీల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి కృష్ణ నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్రమైన కరువుఛాయలు కమ్ము కున్నాయి రైతులు వేసిన పంటలు ఎక్కడ కూడా దిగుబడి రాలేదు పండలేదు ఎండిపోవడం జరిగింది దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలకు ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలు ఖాళీ చేసి పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాలకు వలసలకు వెళ్తున్నారు ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి 200 రోజులపాటు వ్యవసాయ కార్మికులకు పని కల్పించాలి రోజుకు 600 రూపాయల చొప్పున కనీస వేతనం ఇవ్వాలి. తీవ్రమైన కరువును దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ కార్మికులకు నెలవారి పెన్షన్లు పది వేల రూపాయలు మంజూరు చేయాలి అని వారి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కరువు మండలాలను ప్రకటించడంలో హేతుబద్ధత లేదని తీవ్రమైన కరువు ఛాయలు అలముకున్న వేసిన పంటలు విత్తనాలు కూడా మొలకెత్తకపోయినా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోయినా కరువు మండలాలుగా ప్రకటించలేదని వారు విమర్శించారు సి. బెళగల్ మండలంలో ఎక్కడ కూడా నీటి లభ్యత లేకపోయినా సాగునీరు వర్షాబా పరిస్థితులు ఉన్నప్పటికీ కరువు మానవంగా ప్రకటించలేదని తక్షణమే సిబెళగల్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కరువు మండలాలుగా ప్రకటించడం కాకుండా తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఇప్పటికే వర్షాలు లేక మూడు నెలల పాటు వేసిన పంటలు ఎండిపోయిన రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని అందుకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని బ్యాంకులో రైతులు తీసుకున్న అప్పులని రద్దు చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీలు తక్షణమే ఇన్సూరెన్స్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రబి సీజన్లోనైనా రెండు ఓట్లు ఉండేటివి వర్షాలు కురిస్తే అందుకు విత్తనాలు ఎరువులు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శివశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఈశ్వరయ్య చారి, ఉపాధ్యక్షులు ఢిల్లీ వెంకటేశ్వర్లు, కోటకొండ మద్దిలేటి, చనుగుండ్ల వెంకటేశ్వర్లు, వాసు ఏఐటీయూసీ నాయకులు మణికుమార్, మద్దిలేటి, రాముడు, చిన్న రాముడు, శేషు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిటీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మూడు ఏకగ్రీవాలు





**పోరుమామిళ్ల, అక్టోబర్ 3 (నంది పత్రిక)** విద్యా కమిటీ ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలోని పులివీడు పంచాయతీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు విద్యా కమిటీలను ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. చిన్న పులివీడు విద్యా కమిటీ చైర్మన్‌గా గొడుగు బాబు, వైస్ చైర్మన్‌గా రజియా బేగం, బొప్పాపురం విద్యా కమిటీ చైర్మన్‌గా గోవింద పల్లె మాధవి, వైస్ చైర్మన్‌గా రామ్మోహన్, పేరమ్మగారిపల్లె విద్యా కమిటీ చైర్మన్‌గా మొరస వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి గారు ఎన్నికైన వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ విద్యా కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తూ, ఈ బాధ్యతను పదవిగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు సేవ చేసే అవకాశంగా భావించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య, అవసరమైన మౌలిక వసతులు, మంచి విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని అన్నారు. పాఠశాలలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, విద్యార్థుల అభివృద్ధి మరియు పాఠశాలల పురోగతికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు, తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిజాయితీగా సేవలందించాలని, విద్యా రంగం అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఆకాంక్షించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరికీ తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.లిఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి,మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి, మస్తాన్, రంగారెడ్డి, బాబు, బాలయ్య, అశోకు, గురివిరెడ్డి, బాబు, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కల్లూరు సమస్యలకు హ్యామ్ మహర్దశ

**పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి,**

**కమిషనర్ చల్లా ఓబులేసు**

**16 వార్డుల అభివృద్ధికి రూ.116 కోట్లు**



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని కల్లూరు అర్బన్ 16 వార్డుల్లో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న మౌలిక వసతుల సమస్యలకు హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ (హ్యామ్) ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుందని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్ అధికారులు, వార్డుల నాయకులతో ఎమ్మెల్యే, కమిషనర్ సమావేశం నిర్వహించి హ్యామ్ మోడల్‌లో చేపట్టాల్సిన పనుల ప్రాధాన్యతపై సమీక్షించారు.హ్యామ్ మోడల్‌లో చేపట్టనున్న పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, నిర్దేశిత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వీధి దీపాల మరమ్మతులు, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా మెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హ్యామ్ మోడల్ ద్వారా రూ.11,359 కోట్లతో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో రూ. 11,359 కోట్లతో విలువైన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో కల్లూరు అర్బన్ 16 వార్డులకు రూ.116 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. రూ.96.50 కోట్లతో 62.80 కిలోమీటర్ల మేర రహదారులు, రూ.13.70 కోట్లతో 14 పార్కులు, రూ.5.80 కోట్లతో 8.50 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్ పనులు చేపట్టనున్నట్లు వివరించారు.కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో విస్తరిత ప్రాంతాల ప్రజలకు హ్యామ్ మోడల్ ఒక వరం లాంటిదని తెలిపారు. కర్నూలు నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ఉన్న పాత 52 వార్డుల్లో మొత్తం రూ.150 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో రూ.115.80 కోట్లతో 76.99 కిలోమీటర్ల మేర రహదారులు, రూ.26.90 కోట్లతో 38 పార్కులు, రూ.7.30 కోట్లతో 9.75 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ మోడల్‌లో రహదారులు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర పట్టణ మౌలిక వసతుల పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నారని, ఈ పనుల ద్వారా పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయని కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.పార్వతమ్మ, డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీఈఈలు పవన్‌కుమార్‌రెడ్డి, నరేష్, క్రిష్ణలత, హేమలత, శ్రీనివాసన్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఖాసింవలి, షేక్షవలి, వరుణ్, విజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భైరవాణి చెరువులో అనధికారిక మట్టి తవ్వకాలు

**అడ్డుకున్న గోపవరం గ్రామస్తులు**







**మహానంది, అక్టోబర్ 03 (నంది పత్రిక):-** మహానంది మండలం గోపవరం గ్రామంలోని భైరవాణి చెరువులో అనధికారికంగా మట్టి తవ్వకాలు గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. మట్టి తవ్వకాలు జరుపుతున్నారని సమాచారంతో స్థానిక గ్రామస్తులు చెరువు దగ్గరికి వెళ్లి చూడగా పెద్ద ఎత్తున టిప్పర్లు యంత్రాలతో మట్టి తవ్వకాలు జరుగుతుండడంతో టిప్పర్లను యంత్రాలను స్థానిక గ్రామస్తులు నిలిపి వేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలుపగా ఒకరి నుంచి మరొకరికి బదిలీ చేస్తూ ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చెరువులోని మట్టి తవ్వకాలు చేసి తవ్వకాలు నిలుపుదల చేసి, యంత్రాలను, టిప్పర్లను సీజ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సామాన్య భక్తులే కేంద్రంగా ఉత్సవాల ఏర్పాట్లు





**- వినూత్న కార్యాచరణతో సమగ్ర సౌకర్యాలు**

**- ఏఐ డిస్‌ప్లే బోర్డులు, చైల్డ్ ట్యాగ్స్, బూమ్ బ్యారియర్స్**

**- 24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రం**

**- మొత్తం 3,500 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు**

**- మూడు హోల్డింగ్ ఏరియాల్లోనూ భక్తులకు సౌకర్యాలు**

**- క్రౌడ్ అనలిటిక్స్ ద్వారా నిరంతర చర్యలు**

**- ఉత్సవాల విజయవంతానికి సమష్టిగా కృషిచేద్దాం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, వీఎంసీ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఈవో వీకే శీనా నాయక్**

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 3 నంది పత్రిక** ఈ నెల 11వ తేదీ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి 20వ తేదీ ఆశ్వయుజ శుద్ధ దశమి వరకు జరిగే దసరా మహోత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి భద్రత, సౌకర్యాలు, సులభ దర్శనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్ తెలిపారు.

శనివారం కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, దేవస్థానం ఈవో శీనా నాయక్.. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర సమన్వయ శాఖల అధికారులతో కలిసి దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి సంయుక్త తనిఖీలు నిర్వహించారు. సీతమ్మవారి పాదాలు, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలు, వినాయక టెంపుల్, రథం సెంటర్, టోల్‌గేట్, ఘాట్‌రోడ్డు మీదుగా నడుచుకుంటూ వెళ్లి ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించారు. భక్తులకు భద్రత, సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీపడకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అనంతరం కొండపై నలుగురూ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వినూత్న కార్యాచరణ రూపొందించామని, భక్తుల రాకపోకలు, దర్శనం, క్యూలైన్లు, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ఏఐ ఆధారిత డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. 24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రాన్నిఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఘాట్ల వద్ద జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈసారి పున్నమి ఘాట్‌లో జాతీయ సరస్ మేళా జరగనుందని.. ఈ మేళాకు రాష్ట్రపతి కూడా రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.సీపీ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ 2024 నుంచి టెక్నాలజీకి అత్యంత ప్రాధాన్యమిస్తూ వినూత్న ప్రణాళికలతో ఏర్పాట్లు చేస్తున్నామని... ఈసారి కూడా మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బూమ్ బ్యారియర్లు, యాక్సెస్ కంట్రోలర్స్ వంటి వాటిని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గౌరవ సీఎం వారి మార్గనిర్దేశం మేరకు సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తామన్నారు. మొత్తం 22 పార్కింగ్ పాయింట్లను ఏర్పాట్లు చేశామని.. 3,500 మంది సిబ్బందితో బందోబస్తు ఉంటుందని.. యంగ్ అండ్ డైనమిక్ పోలీసులు విధుల్లో నిమగ్నమవుతారన్నారు. ఈసారి క్రౌడ్ అనలిటిక్స్‌కు ప్రాధాన్యమిస్తూ నిరంతర సమగ్ర ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వీఎంసీ ధ్యానచంద్ర.. దసరా ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పిస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచి పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛ దసరా స్ఫూర్తితో ముందడుగు వేస్తున్నామన్నారు. ఈవో వీకే శీనా నాయక్.. దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ప్రత్యేక దర్శనాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక శోభను ప్రతిబింబించేలా ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.



# కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**వై సి పి నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్**



**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కల్లూరు మండలంలో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని సమయానికి తగిన వర్షాలు లేకపోవడంతో పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడటంతో కల్లూరు మండలంను కరువు మండలంగా ప్రకటించాలని వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కాటసాని రాంభూపాల్ రెడ్డి పార్టీ కార్యాలయంలో మండల నాయకుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ సాగు చేసిన పంటలకు కూడా నీటి కొరత తీవ్రంగా ఏర్పడిందనీ వర్షాలు సరిగా లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, సాగు నీటి వనరులు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలపై పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ కల్లూరు మండలంలోని ప్రస్తుత పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి, కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత రైతులకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం, తాగునీరు పశు వులకు అవసరమైన మేత, నీటి సౌకర్యాలను తక్షణమే అందించాలి అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి, కరువు మండలానికి వర్తించే అన్ని సహాయ, సంక్షేమ పథకాలను కల్లూరు మండలానికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి కల్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి లేని యడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుసులూరు రామకృష్ణ రెడ్డి, కొంగనపాడు కేశవ రెడ్డి, చెట్లమల్లాపురం భూపాల్ రెడ్డి, మధు, పెద్దటేకూరు హనుమంత రెడ్డి, చిన్నటేకూరు ఈశ్వరయ్య, ఉలిందకొండ రమణ రెడ్డి, రమణ, కాశి, నగేష్, బస్తీపాడు రమణ రెడ్డి, పర్ల సుంకన్న, సల్కాపురం మద్దిలేటి, చిన్న మద్దిలేటి, మార్కాపురం మద్దిలేటి, బొల్లవరం చాంద్ బాషా, రేమడూరు నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ.. విద్యకు భరోసా





### - ప్రశస్త యాప్ ద్వారా స్క్రీనింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి
### - ఎంఈవోలకు అవగాహన కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 3నంది పత్రిక** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను చిన్న వయసులోనే గుర్తించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు, వసతులు కల్పిస్తూ సాధారణ పిల్లలతో సమానంగా విద్యను అభ్యసించేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్) విద్య, గుర్తింపు, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలపై జిల్లాలోని ఎంఈవో-1, ఎంఈవో-2లకు శనివారం విజయవాడలోని సీవీఆర్ మునిసిపల్ హైస్కూల్‌లో శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో చంద్రకళ మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని ఉపాధ్యాయులు చిన్న వయస్సులోనే గుర్తించడం ఎంతో ముఖ్యమన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన ప్రశస్త యాప్ ద్వారా ప్రతి ఉపాధ్యాయుడు స్క్రీనింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా ఎంఈవోలు పర్యవేక్షించాలని సూచించారు. స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన పిల్లలకు పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించడంతో పాటు, వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్య, వైద్యం, పునరావాసం తదితర సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి భవిత సెంటర్‌లో సుమారు 20 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. భవిత సెంటర్ల ద్వారా పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఐదు మున్సిపాలిటీలకు ఒక ఆటిజం సెంటర్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 2,351 మందికి పైగా సీడబ్ల్యూఎస్ఎన్ చిన్నారులు ఉన్నారని వెల్లడించారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త నారాయణ మాట్లాడుతూ ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం, 2016 ప్రకారం 21 రకాల వైకల్యాలను ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం వివిధ రకాల ప్రయోజనాలను అందిస్తోందని చెప్పారు. ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్, హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్ కింద ఒక్కొక్కరికి రూ. 6,000 చొప్పున, బాలికలకు రూ. 2,000 స్టైపెండ్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, విద్యాశాఖ అధికారులు, సహిత విద్యా సిబ్బంది, ఎంఈవోలు తదితరులు పాల్గొన్నారు

# 11 నుండి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవాలు

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో ఈ నెల 11 వ తేదీ నుండి 21 వరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు తెలిపారు. శనివారం స్థానిక అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా మహిత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం దేవిశెట్టి హరీష్ బాబు మాట్లాడుతూ ఈనెల 11 వ తేదీ నుండి 21 వ తేదివరకు దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రతి రోజు ఒక అలంకారం చొప్పున 10 రోజులపాటు ప్రత్యేక అలంకారణలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. కాబట్టి భక్తులు, ప్రజలు అమ్మవారి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ దసరా ఉత్సవాలలో అమ్మవారి శాలను సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు టంగుటూరి ప్రసాద్ రావు, ఉపాధ్యక్షులు బైసాని రవి ప్రకాష్, గుండా నాగ ప్రదీప్, ఆలువాల శివ చరణ్, పేరూరు విజయ్ కుమార్ నిచ్చెన మెట్ల రామయ్య, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు సహాయక కార్యదర్శులు చాటకొండ పోలయ్య కోశాధికారులు రేపాకుల శ్రీనివాసులు గాదంశెట్టి గణేష్ శెట్టి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య భక్తులే కేంద్రంగా ఉత్సవాల ఏర్పాట్లు వినూత్న కార్యాచరణతో సమగ్ర సౌకర్యాలు





### ఏఐ డిస్‌ప్లే బోర్డులు, చైల్డ్ ట్యాగ్స్, బూమ్ బ్యారియర్స్- క్రౌడ్ అనలిటిక్స్ ద్వారా నిరంతర చర్యలు -24 గంటలూ సేవలందించే కమాండ్ కంట్రోల్ కేంద్రం
### మొత్తం 3,500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు - మూడు హోల్డింగ్ ఏరియాల్లోనూ భక్తులకు సౌకర్యాలు
### ఉత్సవాల విజయవంతానికి సమష్టిగా కృషిచేద్దాం- నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఈవో వీకే శీనా నాయక్

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 3 నంది పత్రిక**

ఈ నెల 11వ తేదీ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి 20వ తేదీ ఆశ్వయుజ శుద్ధ దశమి వరకు జరిగే దసరా మహోత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి భద్రత, సౌకర్యాలు, సులభ దర్శనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ క్రమంలో ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మునిసిపల్ కమీషనర్ శ్రీ ధ్యానచంద్ర , ఈవో వీకే శీనా నాయక్ రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర సమన్వయ శాఖల అధికారులతో కలిసి దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి సంయుక్త తనిఖీలు నిర్వహించారు. సీతమ్మవారి పాదాలు, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలు, వినాయక టెంపుల్, రథం సెంటర్, టోల్‌గేట్, ఘాట్‌రోడ్డు మీదుగా నడుచుకుంటూ వెళ్లి ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించారు. భక్తులకు భద్రత, సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీపడకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అనంతరం కొండపై మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.

........... 2024 నుంచి టెక్నాలజీకి అత్యంత ప్రాధాన్యమిస్తూ వినూత్న ప్రణాళికలతో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈసారి కూడా మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బూమ్ బ్యారియర్లు, యాక్సెస్ కంట్రోలర్స్ వంటి వాటిని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం వారి మార్గనిర్దేశం మేరకు సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తామన్నారు. మొత్తం 22 పార్కింగ్ పాయింట్లను ఏర్పాట్లు చేశామని.. 3,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఉంటుందని.. యంగ్ అండ్ డైనమిక్ పోలీసులు విధుల్లో నిమగ్నమవుతారన్నారు. ఈసారి క్రౌడ్ అనలిటిక్స్‌కు ప్రాధాన్యమిస్తూ నిరంతర సమగ్ర ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వినూత్న కార్యాచరణ రూపొందించామని, భక్తుల రాకపోకలు, దర్శనం, క్యూలైన్లు, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈసారి పున్నమి ఘాట్‌లో జాతీయ సరస్ మేళా జరగనుందని, ఈ మేళాకు గౌరవ రాష్ట్రపతి కూడా రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.మునిసిపల్ కమీషనర్ శ్రీ ధ్యానచంద్ర మాట్లాడుతూ......

దసరా ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పిస్తున్నామని తెలిపారుఈవో శ్రీ వీకే శీనా నాయక్ ,మాట్లాడుతూ....... దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ప్రత్యేక దర్శనాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక శోభను ప్రతిబింబించేలా ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలను

భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.





# ఉల్లాసంగా ఉత్సాహంగా కర్టెన్ రైజర్ లాంచింగ్ .

### గ్లోబల్ ఐకాన్స్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో 'స్టేట్ ఇన్‌ఫ్లూయెన్సర్స్ అవార్డ్స్ -- 2026' కర్టెన్ రైజర్ ..
### నగరం లో ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ జ్యోతి బిశ్వాస్ హాల్ చల్..




**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 3 నంది పత్రిక:** గ్లోబల్ ఐకాన్స్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక 'స్టేట్ ఇన్‌ఫ్లూయెన్సర్స్ అవార్డ్స్ -- 2026' కార్యక్రమానికి సంబంధించి కర్టెన్ రైజర్ కార్యక్రమం నేడు మొగలరాజు పురం లోని మొగల్రాజపురం లోని విఘ్నేష్ హాస్పిటల్లో కర్టన్ రైజర్ కార్యక్రమం ఘనంగా జరిగింది సమాజంలోని వివిధ రంగాల్లో తమ ప్రతిభ, నైపుణ్యం, సేవా కార్యక్రమాలు, సృజనాత్మకతతో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తులను ప్రోత్సహించడం, వారి సేవలను సమాజానికి పరిచయం చేయడం, మరింత మందికి స్ఫూర్తిగా నిలిచేలా చేయడం ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని గ్లోబల్ ఐకాన్స్ ఫోరమ్ సొసైటీ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా , జయా పటేరియా తెలిపారు.

**ఉపాధ్యక్షులు ఈశ్వర్ మిత్తాన మాట్లాడుతూ** విద్య, వైద్యం, కళలు, సంస్కృతి, సినిమా, వ్యాపారం, సామాజిక సేవ, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ ప్రజలపై సానుకూల ప్రభావం చూపుతున్న అర్హులైన వ్యక్తులను ఈ అవార్డుల ద్వారా గుర్తించి గౌరవించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభకు ప్రోత్సాహం, సేవలకు గుర్తింపు, సమాజానికి స్ఫూర్తి అందించడమే లక్ష్యంగా గ్లోబల్ ఐకాన్స్ ఫోరం సొసైటీ ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, ప్రముఖ బాలీవుడ్ యాక్టర్ జ్యోతి బిశ్వాస్ నిర్వహకు లను అభినందించారు .వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజికవేత్తలు, కళాకారులు, వ్యాపారవేత్తలు, ఇన్‌ఫ్లూయెన్సర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో మంచి మార్పుకు దోహదపడుతున్న ప్రతిభావంతులను గుర్తించి, వారికి తగిన వేదిక కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హత, ప్రతిభ, సేవా కార్యక్రమాలు, ప్రజలపై సానుకూల ప్రభావం వంటి అంశాల ఆధారంగా అవార్డుల ఎంపికకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రతిభావంతులకు గుర్తింపు... సేవా మూర్తులకు గౌరవం... సమాజానికి స్ఫూర్తి --- ఇదే స్టేట్ ఇన్‌ఫ్లూయెన్సర్స్ అవార్డ్స్ -- 2026 ప్రధాన ఆశయమని ముఖ్య అతిథులుగా పాల్గొన్న విఘ్నేష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వల్లి కొడాలి , బిజెపి జాతీయ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ సిరి కిరణ్, డాక్టర్ చిలకపాటి రామచశీద్, ప్రముఖ మేకోవర్ ప్రణవి మరియు కోడె చైతన్య, ఆర్ వి అప్పారావు, ఇమాన్యుల్ , తదితరులు పాల్గొన్నారు.కర్టెన్ రైజర్ కార్యక్రమంతో అవార్డుల నిర్వహణకు అధికారికంగా శ్రీకారం చుట్టనుండటంతో వివిధ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9866333787 ,98486 69996 నంబర్లనశీదు. సంప్రదించవలసినదిగా తెలిపారు.

# బీసీలకు రాజకీయ సాధికారత టీడీపీ డీఎన్ఏలోనే ఉంది

### వారిక 34% రిజర్వేషన్ కు తెలుగుదేశం కట్టుబడి ఉంది
### తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్3 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా కట్టుబడి ఉందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. బీసీలకు రాజకీయ సాధికారత అనేది టీడీపీ డిఎన్ఏలోనే ఉందని అభిప్రాయపడ్డారు. పటమట అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ బలహీనవర్గాలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో అసెంబ్లీలో బీసీలకు 34% రిజర్వేషన్ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో నెం. 105, 1065 జారీ చేసిందన్నారు. వైయస్సార్‌సీపీ నేతలు కోర్టుకు వెళ్లి ఆ జీవోలు అమలు కాకుండా అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికలు జరగకూడదని, బీసీలకు రిజర్వేషన్లు దక్కకూడదనే కుట్రతోనే గొడ్డలి పార్టీ (వైయస్సార్‌సీపీ) నేతలు కోర్టులను ఆశ్రయించి అడ్డుకుంటున్నారని చెప్పారు. బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే అజెండాతోనే వైఎస్సార్‌సీపీ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూడాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల హక్కులను కాపాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34% రిజర్వేషన్‌ను బీసీలకు పునరుద్ధరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. గత వైయస్సార్‌సీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34% ఇవ్వకపోవడం వల్ల 16,800 మంది తమ పదవులు కోల్పోయారని, అంతేకాకుండా గతంలో 34% రిజర్వేషన్లను కోర్టు కొట్టివేసినప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లకుండా బీసీలకు వైయస్సార్‌సీపీ చారిత్రక ద్రోహం చేసిందన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి 1987లో 20%, 1995లో 34% రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. బీసీలకు రాజకీయ సాధికారత అనేది కేవలం టీడీపీ డీఎన్ఏలోనే ఉందన్నారు. నాలుగ దశాబ్దాల నాడే ఎన్టీఆర్ బీసీలకు సముచిత ప్రాధాన్యం కల్పించలన్న ఉద్దేశ్యంతో వారిని రాజకీయాల్లో పెద్ద ఎత్తున నిలబెట్టారని గుర్తు చేశారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటపై ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని, వారికి 34% రిజర్వేషన్లతోనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని గద్దె రామమోహన్ పేర్కొన్నారు.



నంది పత్రిక

04 ఆదివారం అక్టోబర్ 2026

# పాన్ ఐఐటీ.. రాష్ట్ర భవిష్యత్తుకు ఇన్నోవేషన్ ఇంజిన్

ఒక రాష్ట్రాన్ని మార్చేది కేవలం భారీ పెట్టుబడులు కాదు. ఆ పెట్టుబడులకు దారితీసే ఆలోచనలు, ఆ ఆలోచనలను ఆవిష్కరణలుగా మలిచే పరిశోధన, ఆ ఆవిష్కరణలను పరిశ్రమలుగా తీర్చిదిద్దే సమర్థ వ్యవస్థ. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతున్న ప్రస్తుత సమయంలో ఒక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది కేవలం సహజ వనరులు మాత్రమే కాదు.. జ్ఞానం, నైపుణ్యం, సాంకేతికత, ఆవిష్కరణ సామర్థ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో పాన్ ఐఐటీ వంటి మేధో వేదికకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. నేడు విజయవాడలో జరగనున్న పాన్ ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సమ్మిట్ ఈ దిశగా ఒక ముఖ్యమైన ప్రయత్నం. దేశ విదేశాల్లో ఉన్న ఐఐటీ పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు, పాలసీ రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. వారి అనుభవం, పరిజ్ఞానం, పరిచయాలు, పెట్టుబడి సామర్థ్యాన్ని ఏపీ అభివృద్ధికి అనుసంధానం చేయడం ద్వారా కొత్త అవకాశాలను సృష్టించవచ్చు. అమెరికాలో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం చుట్టూ ఏర్పడిన పరిశోధన, పరిశ్రమ వాతావరణం సిలికాన్ వ్యాలీకి బలమైన పునాది వేసింది. జర్మనీలోని ఫ్రాన్‌హోఫర్ సంస్థలు పరిశోధనను పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేసి సాంకేతికతను వాణిజ్యీకరణ దిశగా తీసుకెళ్తున్నాయి. ఇజ్రాయెల్ స్టార్టప్ వ్యవస్థ, సింగపూర్ పరిశోధన-- పరిశ్రమ అనుసంధానం, తైవాన్ సెమీకండక్టర్ పర్యావరణం కూడా నాలెడ్జ్ ఆర్థిక శక్తిగా ఎలా మారుతుందో చూపిస్తున్నాయి. ఈ నమూనాల నుంచి రాష్ట్రం నేర్చుకోవాల్సిన ప్రధాన విషయం ఒక్కటే. ప్రతిభను ఒకచోట చేర్చడం మాత్రమే కాదు.. ఆ ప్రతిభను రాష్ట్రాభివృద్ధి అవసరాలతో అనుసంధానం చేయాలి. రాష్ట్రంలోని సమస్యలకు ఐఐటీలు, పరిశోధన సంస్థలు, పరిశ్రమలు కలిసి పరిష్కారాలు చూపే విధానం రావాలి. కొత్త ఆలోచనలు ప్రోటోటైప్‌లుగా మారాలి. ప్రోటోటైప్‌లు స్టార్టప్‌లుగా మారాలి. స్టార్టప్‌లకు పెట్టుబడులు రావాలి. అవి పరిశ్రమలుగా ఎదిగి ఉపాధి కల్పించాలి. ఆ ఉపాధి, ఉత్పాదకత చివరకు... రాష్ట్ర ఆర్థిక వృద్ధికి బాట వేయాలి అనే వ్యవస్థ రాష్ట్రంలో ఏర్పడాలి. ఇదే నిజమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్.దేశం కూడా ఇదే దిశగా అడుగులు వేస్తోంది. ఇండియా ఏఐ మిషన్, నేషనల్ క్వాంటమ్ మిషన్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ వంటి కార్యక్రమాల ద్వారా కృత్రిమ మేధస్సు, క్వాంటమ్, డీప్‌టెక్, రోబోటిక్స్, సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ, మెడికల్ డివైజెస్ వంటి రంగాల్లో పరిశోధన, ప్రైవేట్ పెట్టుబడులకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ జాతీయ




అవకాశాలను రాష్ట్ర అవసరాలతో అనుసంధానం చేసుకోవడం కీలకం. ఈ నేపథ్యంలో అమరావతిలో ఏఐ, క్వాంటమ్ రంగాలకు ప్రత్యేక యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు ఎన్ఐఈఎల్ఐటీ, రాష్ట్రం మధ్య జరిగిన ఒప్పందం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ హార్డ్‌వేర్, ఏఐ--క్వాంటమ్ రీసెర్చ్, ఇండస్ట్రీ లింక్డ్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, డీప్‌టెక్ ఇంక్యుబేషన్ వంటి రంగాలను ఒకే పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా ఉంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఐబీఎంతో భాగస్వామ్యం, క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక వసతుల ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలు కూడా ఈ దిశలోనే ఉన్నాయి.అయితే ఇలాంటి ప్రాజెక్టులు, సంస్థలు ఏర్పడితేనే సరిపోదు. వాటి చుట్టూ పరిశోధన, పెట్టుబడి, పరిశ్రమ, స్టార్టప్ వ్యవస్థ ఏర్పడాలి. ఒక ఆలోచనకు నిధులు దొరకాలి. ఒక పరిశోధనకు పరిశ్రమ భాగస్వామ్యం కావాలి. ఒక స్టార్టప్‌కు మార్కెట్ దొరకాలి. ఒక విద్యార్థికి ప్రపంచస్థాయి మెంటార్ లభించాలి. ఒక పరిశ్రమకు అవసరమైన నైపుణ్యం రాష్ట్రంలోనే అందుబాటులో ఉండాలి. అప్పుడే మేధస్సు ఆర్థిక విలువగా మారుతుంది. పాన్ ఐఐటీని ఈ మొత్తం వ్యవస్థకు అనుసంధానించే వేదికగా మలచాల్సిన అవసరం ఇక్కడ కనిపిస్తుంది. కేవలం ఏడాదికి ఒకసారి జరిగే సదస్సుగా కాకుండా, పాన్ ఐఐటీ అమరావతి కౌన్సిల్, గ్లోబల్ ఐఐటీ మెంటార్ నెట్‌వర్క్, డీప్‌టెక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్ పరిశ్రమలతో అనుసంధానమైన పరిశోధన కేంద్రాలు వంటి శాశ్వత వ్యవస్థలు ఏర్పడితే దాని ప్రభావం మరింత విస్తరించవచ్చు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని వివిధ రంగాలకు ఈ మేధోశక్తిని అనుసంధానం చేయవచ్చు.

ప్రపంచం ఇప్పుడు ఏఐ, క్వాంటమ్, సెమీ కండక్టర్స్, రోబోటిక్స్, బయోటెక్నాలజీ, స్పేస్‌టెక్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కొత్త పోటీని చూస్తోంది. రేపటి ఆర్థిక శక్తి ఈ సాంకేతిక రంగాల్లోనే రూపుదిద్దుకోనుంది. ఈ పోటీలో నిలబడాలంటే భౌతిక మౌలిక వసతులతో పాటు మేధో మౌలిక వసతులు కూడా నిర్మించాలి. పరిశోధనకు ప్రాధాన్యం ఇవ్వాలి. యువత నైపుణ్యాలను పెంచాలి. ఆవిష్కరణలకు పెట్టుబడులు అందించాలి. విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య దూరాన్ని తగ్గించాలి. అందుకే పాన్ ఐఐటీని మరో సదస్సుగా చూడకూడదు. వికసిత్ భారత్--2047 లక్ష్యానికి అనుగుణంగా జ్ఞానాధారిత, సాంకేతికంగా శక్తిమంతమైన, ఆవిష్కరణలకు నిలయమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దీర్ఘకాలిక వేదికగా మలచాలి. ప్రపంచ ఐఐటీ మేధస్సును రాష్ట్ర భవిష్యత్తుతో అనుసంధానం చేయగలిగితే.. పాన్ ఐఐటీ ఒక కార్యక్రమంగా కాక, రాష్ట్ర భవిష్యత్తును నడిపించే ఇన్నోవేషన్ ఇంజిన్‌గా రూపుదిద్దుకుంటుంది.

# ‘ప్రభుత్వ వ్యతిరేకత’కు బీజేపీ అతీతమా?

రాహుల్‌గాంధీ ఇటీవల ఒక ప్రశ్న అడిగారు. రాజకీయ వర్గాలలో కలకలం సృష్టించిన ఆ ప్రశ్న సులభంగా ఉన్నట్టు కనిపిస్తున్నా నిజానికి సంక్లిష్టమైనది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భారతీయ జనతా పార్టీ ఒక దశాబ్దానికి పైగా అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావానికి ఎందుకు గురికావడం లేదు? 1977లో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్న కారణంగా మా నానమ్మ ఇందిర సైతం ఓడిపోయారు అని ఆయన అన్నారు. మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలో కొనసాగేలా ఎన్నికల ప్రక్రియను తారుమారు చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఇది చాలా తీవ్రమైన ఆరోపణ. ఎన్నికల్లో జయాపజయాల విషయమై రాహుల్ ఇటీవల చేసిన వివిధ వ్యాఖ్యలలో మాదిరిగానే తాజా ఆరోపణలో కూడా ఒక ఇబ్బందికరమైన సత్యం ఉంది. ఒక విషయంలో రాహుల్ సరిగానే మాట్లాడారు. ఎన్నికల సంఘం తీవ్ర విశ్వసనీయత లోటును ఎదుర్కొంటోంది. అవును, ఈ సత్యం ఇంకెంత మాత్రం ఒక చర్చనీయాంశంగా ప్రతిపక్షాలకే పరిమితమై లేదు. ఈసీఐపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారనడం సత్యదూరం కాదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం, పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లు నివేదించిన వివరాలలో ‘తార్కిక వ్యత్యాసం’కు సంబంధించిన సమస్యలు, లక్షలాది ఓటర్ల తొలగింపుపై రగడ, ఓటర్ల అప్పీళ్లపై విచారణలో జాప్యం మొదలైనవన్నీ ఎన్నికల సంఘం పారదర్శకతపై న్యాయబద్ధమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాజ్యాంగ సంస్థల మధ్య ‘విశ్వాస లోటు’ ఉన్నదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిందంటే పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఓటర్ జాబితాల ధర్మబద్ధత గురించి పట్టించుకునే ఎవరికైనా ఈ అంకెలు ఆందోళన కలిగిస్తాయి. బెంగాల్‌లో ఇంతవరకు 22 లక్షల మంది పౌరులు తమ ఓటు హక్కు తొలగింపుపై అప్పీల్ చేశారు. విచారణ పూర్తయిన అప్పీళ్లలో 93శాతం మంది చట్టబద్ధమైన ఓటర్లే అని నిర్ధారణ అయింది. ఎన్నికలు అంటే కేవలం పోలింగ్ రోజున జరిగే ప్రక్రియ మాత్రమే కాదు. ఓటర్ జాబితాలలో ఎవరికి చోటు దక్కుతుందనే అంశంతోనే నిజానికి ఎన్నికలు ప్రారంభమవుతాయి. మరి తన పనితీరుపై ఆందోళనలను కేవలం రాజకీయ ఆరోపణలు మాత్రమేనని ఎన్నికల సంఘం ఎలా కొట్టివేయగలుగుతుంది? ఎన్నికల సంఘం తటస్థ మధ్యవర్తిగా వ్యవహరించడం లేదనే ఆందోళనలు ఇటీవల వివిధ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించిన తీరుతెన్నుల ఆధారంగానే వ్యక్తమవుతున్నాయన్నది నిరాకరించలేని వాస్తవం. మన దేశంలో ఒపీనియన్ పోల్స్ నిర్వహించే ఏజెన్సీలు కూడా రాజకీయ కుట్రల్లో భాగమా? 2014 నుంచి నరేంద్ర మోదీకి ప్రజాదరణ-- ముఖ్యంగా హిందీ భాషా రాష్ట్రాలలోను, పశ్చిమ భారత రాష్ట్రాలలోనూ అంతకంతకూ పెరుగుతోందని అన్ని ఒపీనియన్ పోల్స్ ఫలితాలు నిర్ధారిస్తూనే ఉన్నాయి. ఆ పోల్స్ అన్నీ ప్రామాణిక పద్ధతులలో జరిగి ఉండకపోవచ్చు. అయినంతమాత్రాన వాటి ఫలితాలకు కారణమైన రాజకీయ పరిణామాన్ని కొట్టివేయడం సబబు కాదు. దానిని నిష్పాక్షికంగా అర్థం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీకి అసాధ్యంగా ఉన్న మహా శక్తిమంతమైన రాజకీయ, సంస్థాగత యంత్రాంగాన్ని బీజేపీ అభివృద్ధిపరచుకున్నది. కార్యకర్తల బలాన్ని అపారంగా పెంచుకున్నది. పైగా ఆరెస్సెస్ నుంచి సంపూర్ణ మద్దతు బీజేపీకి లభిస్తోంది. ఆర్థిక వనరులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. పార్టీ సందేశాలను ప్రభావదాయకంగా ప్రజలలోకి తీసుకువెళ్లే సామర్థ్యం తక్కువేమీ కాదు. కనుకనే జాతీయ ప్రాధాన్యమున్న అంశాలను ఎన్నికల ప్రచారానికి చాలా నేర్పుగా, ప్రయోజనకరంగా ఉపయోగించుకోవడంలో బీజేపీ సదా సఫలమవుతోంది. ఎన్నికల వ్యయాలపై ఈసీఐకి నివేదించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది ఐదు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ మొత్తం రూ.529.38 కోట్లు ఖర్చు చేసింది. ఆ ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ చేసిన వ్యయం రూ. 248.55 కోట్లు. బీజేపీ ఒక్క బెంగాల్‌లోనే చేసిన వ్యయం, ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఖర్చు చేసిన మొత్తం కంటే ఎక్కువగా ఉన్నది. ఈసీఐ వెల్లడించిన లెక్కల ప్రకారం, బెంగాల్‌లో బీజేపీ ఎన్నికల వ్యయం రూ.286.99 కోట్లుగా ఉన్నది. ఆయా పార్టీలు చేసిన వ్యయాలు ఇంకా అధికంగా ఉంటాయనడంలో సందేహం లేదు. అయితే అవేవీ ఎన్నికలలో అక్రమాలు జరిగాయన్న విషయాన్ని రుజువు చేయలేవు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల కాలంలోనే తమకు అందిన విరాళాలు మొత్తం రూ.1,473 కోట్లు అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయం వెల్లడించింది. అదే కాలంలో కాంగ్రెస్‌కు విరాళాల రూపేణా కేవలం రూ.207 కోట్లు మాత్రమే సమకూరాయి. చెప్పవచ్చినదేమిటంటే ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడానికి ఎలాంటి కుట్ర సిద్ధాంతాలు అవసరం లేదు. గతంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ప్రధాన ప్రతిపక్షం అధికార పార్టీతో సమానంగా సమర్థ యంత్రాంగాన్ని ఎందుకు నిర్మించుకోలేకపోయింది? ఈ ప్రశ్నను రాహుల్‌గాంధీ ఎదుర్కోవాలి. కాంగ్రెస్‌కు వాటిల్లిన సమస్యలన్నిటికీ ఈసీఐని తప్పుపట్టడం ఎంతమాత్రం వివేకం కాదు. నాయకత్వ తగాదాలు, సంస్థాగత క్షీణత, ముఠాల కుమ్ములాటలు, ఫిరాయింపులు, బలహీనపడిన పీసీసీలు మొదలైనవన్నీ కాంగ్రెస్ స్వయంకృతాలే కానీ ఈసీఐ ప్రమేయంతో జరిగినవి కావు కదా. ఇదిగో ఇక్కడే ప్రభుత్వ వ్యతిరేకత అనే వాదన మరింత ఆసక్తికరమవుతోంది. ఎందుకంటే ప్రభుత్వ వ్యతిరేకత అనేది ఉంది. అదొక వాస్తవం. 2018లో మూడు హిందీ రాష్ట్రాలలో బీజేపీని కాంగ్రెస్ ఓడించింది. 2023లో కర్ణాటకలో బీజేపీ అధికారాన్ని కోల్పోయింది. 2024 సార్వత్రక ఎన్నికలలో బీజేపీ కనీస మెజారిటీని కూడా సాధించుకోలేకపోయింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మిత్రపక్షాలపై ఆధారపడడం అనివార్యమయింది. భారతీయ ఓటర్లు అధికారంలో ఉన్నవారిని శిక్షిస్తారని, శిక్షించగలరని ఈ జయాపజయాలు స్పష్టం చేస్తున్నాయి. మోదీపై ప్రభుత్వ వ్యతిరేకత ఎందుకు పనిచేయడం లేదు? ప్రతిపక్షాలు ప్రభుత్వ వ్యతిరేకతను ఒక సుస్థిర జాతీయ ప్రత్యామ్నాయంగా ఎందుకు మార్చలేకపోతున్నాయి? మొదటిదానికంటే రెండోదే మరింత ఆసక్తికరమైన ప్రశ్న. ఈ రెండు ప్రశ్నల మధ్య ఉన్న తేడా చాలా ముఖ్యమైనది. బీజేపీని ఎన్నికల్లో ఓడించడం అసాధ్యం కావచ్చు కానీ ప్రతిపక్షాలు ఆ పార్టీని రాజకీయంగా ఎందుకు ఎదుర్కోలేకపోతున్నాయి, సులభంగా ఎందుకు ఓడిపోతున్నాయని కాంగ్రెస్ తప్పక ప్రశ్నించుకోవాలి. నైరాశ్యానికి లోనవుతూ దాన్ని అధిగమించడానికి ప్రయత్నించకపోతే ఎలా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పన్నెండేళ్లకు పైగా దేశాన్ని పరిపాలిస్తున్నారు. రాజకీయ అలసట, అసంతృప్తి, బలహీనతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతిపక్షాలకు ఇదొక రాజకీయ అవకాశం. అయితే రాజకీయ అవకాశమే రాజకీయ విజయానికి రాచబాట వేయదు. ప్రభుత్వ వ్యతిరేకత అయితే ఉన్నది. దానిని ఓట్లు, సీట్లుగా మార్చడానికి ఒక సువ్యవస్థిత రాజకీయ వేదిక అవసరం. మళ్లీ రాహుల్‌గాంధీ వద్దకు వెళదాం. తన ప్రశ్నలకు ఈసీఐ సమాధానాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేయడం సమంజసమే. ఎన్నికల సంఘానికి, ఆ మాటకు వస్తే ఏ రాజ్యాంగ సంస్థకు అయినా పారదర్శకత, జవాబుదారీతనం, సంస్థాగత విశ్వసనీయత ఉండడం అవసరం. ఓటర్ల జాబితాపై రగులుతున్న వివాదం స్పష్టం చేస్తున్నదేమిటి? ఈసీఐ తన విధులను మరింత పారదర్శకతతో నిర్వహించాలనే కాదూ? సర్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని సంపూర్ణంగా వెల్లడించాలి. దానిని స్వతంత్ర వ్యక్తులు, సంస్థలు పరిశీలించి నిగ్గు తేల్చాలి. ఇది తప్పనిసరి.ఈసీఐ ప్రమేయం కీలకంగా లేని ప్రాంతాలలో కాంగ్రెస్ పరాజయం పాలయింది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు ఘనమైన ఎన్నికల విజయాలు లభించాయి. ఎన్నికల మధ్యవర్తి-- అంటే ఈసీఐ తన విధులు సక్రమంగా నిర్వర్తించనందునే బీజేపీ అసాధారణ విజయాలు మూటగట్టుకుందని విమర్శించడం సబబుకాదు. ఈసీఐ కంటే బాగా సహాయకారి అయిన రాజకీయ, సంస్థాగత, సైద్ధాంతిక, నాయకత్వ కారణాలు బీజేపీ విజయాల వెనుక ఉన్నాయి. ఈ వాస్తవాన్ని విపక్షాలు విస్మరించకూడదు.కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాలను చక్కదిద్దడంపై రాహుల్‌గాంధీ తన దృష్టిని కేంద్రీకరించాలి. అలా కాకుండా బాహ్య సమస్యలపై ఆయన ఎంత ఎక్కువగా దృష్టి పెడితే, తన అంతర్గత లోపాలను సరిదిద్దుకోవడంలో కాంగ్రెస్‌పై అంత తక్కువ ఒత్తిడి ఉంటుంది. దీనివల్ల వాటిల్లే ప్రమాదాన్ని రాహుల్ గుర్తించాలి. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను రక్షించేందుకు కృషి చేస్తూనే తన సంస్థాగత లోపాలను సరిదిద్దుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించాలి.

ఈ రెండిటినీ ఏకకాలంలో నిర్వర్తించడం నిజంగా ఒక పెద్ద సవాలు. రెండూ అవసరమే. ఏదో ఒకటి మాత్రమే సరిపోదు. 2009--24 సంవత్సరాల మధ్య బీజేపీకి లభించిన మొత్తం ఓట్ల సంఖ్య 7.84 కోట్ల నుంచి 23.59 కోట్లకు పెరిగింది. ఇదే కాలంలో కాంగ్రెస్‌కు లభించిన మొత్తం ఓట్ల సంఖ్య 11.9 కోట్ల నుంచి 13.67 కోట్లకు మాత్రమే పెరిగింది. ఈ గణాంకాలు సమస్త జయాపజయాలన్నిటికీ వివరణ ఇవ్వలేవు. భారతదేశ ఎన్నికల ముఖచిత్రం జాతీయ ఓట్ల లెక్కింపు కంటే చాలా క్లిష్టమైనది. అయితే ప్రధాన జాతీయ పక్షాలకు లభించిన మొత్తం ఓట్ల సంఖ్యలో తేడాలు దేశంలో సంభవించిన రాజకీయ మార్పు భారీ స్థాయిని సూచిస్తున్నాయి. ఈ భారీ మార్పును సుసాధ్యం చేసిందేమిటి? మోదీత్వ అనండి, మోదీ హవా అనండి, హిందుత్వ రాజకీయ విజయం అనండి, బీజేపీ సంస్థాగత ఆధిక్యత అనండి లేదా ఎన్నికలలో గెలవడంలో బీజేపీ చాకచక్యాలు అనండి... అయితే ఈసీఐ వల్లే దేశ రాజకీయాలలో ఈ పెనుమార్పు వచ్చిందని అనవద్దు.

ఎన్నికల సంఘం తన విశ్వసనీయత లోటుకు సంజాయిషీ ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ తన సొంత లోపాలకు సమాధానమివ్వాలి. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపుష్టికి ఈ రెండూ అవసరం.

## పెరటాసి మాసం మూడో శనివారం..
## తిరుమలకు పోటెత్తిన భక్తులు

పెరటాసి మాసం మూడో శనివారం సందర్భంగా కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ మాసంలో, ముఖ్యంగా శనివారం నాడు స్వామివారిని దర్శించుకునేందుకు తమిళనాడుతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో తిరుమల గిరులు భక్తజన సంద్రంగా మారాయి. శనివారం ఉదయం నాటికి శ్రీవారి సర్వదర్శనానికి సంబంధించిన అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపలికి విస్తరించాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 30 గంటలకు పైగా సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు అంచనా వేస్తున్నారు. పెరటాసి మాసం విష్ణుమూర్తి ఆరాధనకు ఎంతో పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. ఈ మాసంలోని శనివారాల్లో శ్రీవారిని దర్శించుకుంటే విశేష ఫలాలు దక్కుతాయని ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ నమ్మకంతోనే ప్రతీయేటా ఈ సమయంలో తిరుమలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. కాగా, శుక్రవారం (అక్టోబర్ 2) నాడు 78,445 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 40,098 మంది తలనీలాలు సమర్పించుకోగా, హుండీ ద్వారా రూ. 4.30 కోట్ల కానుకలు సమకూరాయి. అదేవిధంగా, 4.16 లక్షల లడ్డూలు విక్రయించగా, 3.30 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. అశ్విని ఆసుపత్రిలో 4,818 మంది వైద్య సేవలు పొందారు. ఈ గణాంకాలు తిరుమలలో భక్తుల రద్దీ ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తున్నాయి.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో ఉన్నవారికి నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భక్తులు సంయమనంతో వ్యవహరించి టీటీడీకి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విజయవాడ ఉత్సవ్ ప్రచారంలో భాగంగా అదరగొట్టిన ఫ్లాష్‌మాబ్‌లు

### ప్రధాన కూడళ్లలో కళాకారుల నృత్య ప్రదర్శనలు..
### ఉత్సాహంగా తిలకించిన నగరవాసులు
### ఫ్లాష్ మాబ్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా



**విజయవాడ బ్యూరో చీఫ్ అక్టోబర్ 3 నంది పత్రిక** విజయవాడ(పశ్చిమ నియోజకవర్గం)సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పర్యాటక శాఖ సహకారంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్కు విస్తృత ప్రచారం కల్పించేందుకు నగరంలోని ప్రధాన కూడళ్లలో నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ సెంటర్, భవానిపురం శివాలయం సెంటర్, కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్, కలరా హాస్పిటల్ సెంటర్ వద్ద ప్రత్యేకంగా ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ప్రధాన కూడళ్లలో ఒక్కసారిగా సంగీతం ప్రారంభం కావడంతో యువ కళాకారులు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలను ప్రారంభించారు. సమన్వయంతో కూడిన నృత్య కదలికలు, ఆకట్టుకునే కొరియోగ్రఫీతో కళాకారులు చేసిన ప్రదర్శనలు స్థానికులు, ప్రయాణికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పలువురు ప్రజలు తమ మొబైల్ ఫోన్లలో ప్రదర్శనలను చిత్రీకరిస్తూ ఆసక్తిగా తిలకించారు. ఫ్లాష్‌మాబ్‌లలో విజయవాడ నగర కళా, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే అంశాలతో పాటు విజయవాడ ఉత్సవ్ స్ఫూర్తిని చాటిచెప్పే నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువతలో ఉత్సవంపై ఆసక్తిని పెంచడంతో పాటు, నగరవాసులను విజయవాడ ఉత్సవ్‌లో భాగస్వాములను చేయడం, ఉత్సవ విశేషాలను వినూత్న రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.చిట్టినగర్, భవానిపురం, కాళేశ్వరరావు మార్కెట్, కలరా హాస్పిటల్ సెంటర్లలో నిర్వహించిన ఫ్లాష్‌మాబ్‌లు విజయవాడ ఉత్సవ్ సందేశాన్ని నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్లాయి. సంప్రదాయ ప్రచార విధానాలకు భిన్నంగా సంగీతం, నృత్యం, యువత ఉత్సాహంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు నగరంలో ఉత్సవ వాతావరణాన్ని మరింత పెంచాయి.విజయవాడ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రత్యేకతలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, విజయవాడ ఉత్సవ్‌ను నగర ప్రజలందరి ఉత్సవంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఇటువంటి వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.విజయవాడ ప్రజలు, కళాకారులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫతావుల్లా, ఆషా, ఏదుపాటి రామయ్య గుర్రంకొండ పాల మాధవ్ పాల్గొన్నారు



# అమ్మవారి శాలలో శరన్నవ రాత్రుల ఆహ్వాన పత్రిక ఆవుష్కరణ.



**బేతంచెర్ల అక్టోబర్ (3 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మట్టణం నందు గల శ్రీ వాసవీ కాన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం నందు, శ్రీ పరాభావ నామ సంవత్సరం, భాద్ర పద మాసం, 04/10/2026 వతేది ఆదివారం నాడు, రాబోయే శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి శరన్నవ రాత్రుల సందర్బంగా, ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆలయంలో శరన్నవ రాత్ర మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించ బడునని, ఆర్య వైశ్య సంఘం కమిటి వారు శనివారం తెలియ జేశారు. కావున ఆర్య వైశ్య పెద్దలు, ఆర్య వైష్యులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి,ఈ శరన్నవ రాత్ర మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని, జయ ప్రదం చేయవలయునని, ఆర్య వైశ్య కమిటీల భాద్యులు తెలిపారు.

# తెలంగాణలో అపార్ట్‌మెంట్లకు ఫైర్ ఎన్‌ఓసీ..
## 24 మీటర్ల వరకు మినహాయింపు

తెలంగాణలో కొత్తగా నిర్మించే నివాస అపార్ట్‌మెంట్‌లకు సంబంధించి రాష్ట్ర అగ్నిమాపక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. భవన నిర్మాణానికి ముందు తీసుకోవాల్సిన ప్రొవిజనల్ ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (చీూజ) కోసం అవసరమైన కనీస ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచింది. ఈ సవరించిన నిబంధన అక్టోబర్ 7వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం, 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నివాస భవనాలు నిర్మాణ అనుమతికి ముందే తప్పనిసరిగా ఫైర్ ఎన్‌ఓసీ పొందాల్సి ఉండేది. తాజా మార్పుతో 18 నుంచి 24 మీటర్ల మధ్య ఎత్తు ఉండే అపార్ట్‌మెంట్‌లకు (సుమారు 5 నుంచి 7 అంతస్తులు) కేవలం ఎత్తు కారణంగా ప్రొవిజనల్ ఎన్‌ఓసీ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. అయితే, ఈ సడలింపు కేవలం నివాస భవనాలకు మాత్రమే వర్తిస్తుంది. పాఠశాలలు, ఆసుపత్రులు, హోటళ్లు, హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలు, పరిశ్రమలు వంటి ఇతర భవనాలకు ప్రస్తుతం ఉన్న అగ్నిమాపక భద్రతా నిబంధనలే కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. బిల్డర్ల సంఘాలతో జరిపిన సంప్రదింపులు, అలాగే ఇటీవల అమల్లోకి వచ్చిన నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ స్టాండర్డ్స్ (చీదీజూ) 2026కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఏప్రిల్ 30న నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2016 స్థానంలో చీదీజూ 2026ను అమల్లోకి తెచ్చింది. ఈ నూతన జాతీయ ప్రమాణాల్లో నివాస భవనాల అగ్నిమాపక భద్రతకు 24 మీటర్ల ఎత్తును ఒక ముఖ్యమైన కొలమానంగా నిర్దేశించారు.తక్కువ, మధ్యస్థాయి నివాస భవనాలపై నియంత్రణ భారాన్ని తగ్గించి, అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడమే ఈ మార్పు ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ వివరించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com